www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 212 సోమవారం, ఏప్రిల్ 27, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# ప్రజావాణి వ్యవస్థను రెవెన్యూ
## డివిజన్ స్థాయికి విస్తరించాలి

**హైదరాబాద్ :**'రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని సూచించారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజే 2023 డిసెంబర్ 8వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మహాత్మా జ్యోతిభా ఫూలే ప్రజా భవన్?లో ప్రజావాణి విజయవంతంగా అమలవుతోంది. ఇవాళ ఉదయం ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజావాణిపై మాట్లాడారు.ప్రజలకు మరింత చేరువగా ప్రజావాణి సేవలు : దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్?కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులను ఆదేశించారు. వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని స్పష్టం చేశారు. తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు. ప్రజా వాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలని, పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు : ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని



ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు.ఆలస్యం జరిగితే అధికారులదే బాధ్యత : ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలన్నారు. ప్రజా వాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సూచించారు.ప్రజావాణికి విశేష స్పందన : ప్రజల సమస్యలను తెలుసుకునేం దుకు, సత్వర పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అనతి కాలంలోనే దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. తమ సమస్యలను పరిష్కరించాలని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వచ్చి, అధికారులకు తమ సమస్యలను విన్నవించుకుంటుంటారు. ప్రజావాణి పనితీరుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొద్ది రోజుల క్రితం తెలిపారు. ఫిర్యాదుదారు తన సమస్య పరిష్కారం ఎంతవరకు వచ్చిందనే విషయాన్ని తెలుసుకునేందుకు ఏ రకమైన వ్యవస్థ ప్రజావాణిలో ఉన్నదనే అంశంపై ఆయన ఆరా తీశారు. ప్రజావాణి సేవలను మరింత విస్తృతం చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించడం శుభపరిణామం.

## జనగణన వల్ల ప్రభుత్వ పథకాలు
# నిలిచిపోవు

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** జనగణన స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యుమరేషన్) చేసుకోవాలని తెలంగాణ ప్రజలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆది వారం హైదరాబాద్‌లో జనగణనలో భాగంగా దిల్ కుశ గెస్ట్ హౌస్‌లో అధికారుల సమక్షంలో మంత్రి కిషన్ రెడ్డి స్వీయ నమోదు చేసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి అధికారిక జనాభా గణన ఇది. రాష్ట్రాభివృద్ధి కోసం రూపొందించే ప్రణాళికలకు ఇది పునాది కానుంది. ప్రధానమంత్రి మోదీ అన్నట్లు "మదర్ ఆఫ్ డెమోక్రసీ"లో భాగస్వామ్యం కావడం అంటే, దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించడమే. ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునేందుకు మే 10వ తేదీ వరకు అవకాశం కల్పించడం గొప్ప పరిణామం.ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, సమయాన్ని ఆదా చేస్తుంది. ?చాలామంది తమ వివరాలు ఇస్తే ప్రభుత్వ పథకాలు నిలిచిపో తాయేమో అని ఆందోళన చెందుతుంటారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ?మీరు ఇచ్చే వివరాల వల్ల వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బం దులు కలగవు. ?జనాభా లెక్కల్లో వివరాలు ఇవ్వడం వల్ల సంక్షేమ పథకాల దూరం కావు. ఇది కేవలం గణాంకాల కోసం మాత్రమే.



?జనాభా లెక్కలు కేవలం తలల లెక్క కాదు.. అవి దేశ భవిష్యత్తుకు దిక్సూచీ. ?పథకాల రూపకల్పనకు ఏ ప్రాంతంలో ప్రజల అవసరాలు ఎలా ఉన్నాయి? సామాజిక, ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయి? అనే అంశాల ఆధారంగానే కొత్త పథకాలు రూపొందిస్తారు. వాటికీ ఈ గణన ఉపయోగపడుతుంది. జనాభా నిష్పత్తిని బట్టే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధుల కేటాయింపు చేపడతాయి. అంతర్జాతీయ వేదికలపై భారతదేశం తన సత్తా, అవసరాలను చాటుకోవ డానికి ఈ ఖచ్చితమైన గణాంకాలు అవసరం. దీనిని ఒక 'పండుగలా' భావించి ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలి. ప్రతి ఒక్కరూ ఖచ్చితమైన సమాచారాన్ని అందిం‌డం ద్వారా, తమ ప్రాంత అభివృద్ధికి తామే పరోక్షం గా సహకరించినట్లు అవుతుంది. అధికారులు అడిగే వివరాలను నిర్భయంగా జవాబు చెప్పండి. తద్వారా రాబోయే పదేళ్ల అభివృద్ధిలో మీరు కూడా భాగస్వాములు కావాలని ప్రజల కు' కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## పవన శక్తిలో భారత్
# నాలుగో స్థానంలో ఉంది

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పవన శక్తి విషయంలో భారత్ మరో మైలురాయిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో 56 గిగావాట్లకు పైగా పవన శక్తి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే 6 గిగావాట్ల పవన శక్తి అదనంగా ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడించారు. పవన శక్తిలో భారత్ నాలుగో స్థానంలో ఉందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సౌర, పవన శక్తి ముఖ్యమని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్‌తో భవిష్యత్ భద్రంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమంలో పలు విషయాలపై ప్రధాని మోదీ ప్రసంగించారు.బుద్ధ పూర్ణిమ నేపథ్యంలో భారతీయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ.. 'శాంతి మన లోపలే మొదలవుతుందని భగవాన్ బుద్ధుడు బోధించారు. తనను తాను జయించడమే అన్నిటికంటే గొప్ప విజయమని ఆయన మనకు తెలియజేశారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ఉద్రిక్తతలు, సంఘర్షణల మధ్య.. బుద్ధుని బోధనలు ఎంతో ముఖ్యమైనవిగా మారాయి. ప్రపంచం బుద్ధుని బోధనలను అనుసరించాలి' అని అన్నారుజన గణన గురించి మోదీ మాట్లాడుతూ.. 'జన గణన కేవలం ప్రభుత్వ పని మాత్రమే కాదు. ఇది మనందరి బాధ్యత. జన గణనలో మీ భాగస్వామ్యం ఎంతో కీలకం. మీరు ఇచ్చే సమాచారం పూర్తిగా సురక్షితం, గోప్యంగా ఉంచబడుతుంది. జన గణన 2027ని విజయవంతం చేద్దాం' అని దేశ ప్రజలకు




పిలుపునిచ్చారు.న్యూక్లియర్ సైంటిస్టుల గురించి మోదీ మాట్లాడుతూ.. 'మన న్యూక్లియర్ సైంటిస్టులు ఒక గొప్ప విజయం ద్వారా భారతదేశానికి గర్వకారణంగా నిలిచారు. తమిళనాడులోని కల్పక్కంలో ఉన్న ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ 'క్రిటికాలిటీ'ని సాధించింది. ఇండియన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్ కోసం కృషి చేసిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నా' అని ఆయన అన్నారు.

### మోదీ బలహీన ప్రధాని

**బేలేఘాటా:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్ని కల రెండో విడత ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. టీఎంసీ ఎన్నికల ప్రచారానికి మద్దతుగా బేలేఘాటాలో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల సభలో ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'బలహీన ప్రధాని'గా అభివర్ణించారు. పశ్చిమబెం గాల్‌లో 27 లక్షల మంది ఓటర్లను తొలగించారని ఆరోపించారు.ఎను మిమల్ని కలిసేందు" డిల్లీ నుం వచాను. నేను మిమ్మ ల్ని కలిసేందుకు ఢిల్లీ నుంచి వచ్చాను. ఇవి మామూలు ఎన్నికలు కావు. దేశాన్ని రక్షించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు జరుగు తున్న ఎన్నికలు. బీజేపీ తమ యంత్రాం గాన్నంతా బెంగాల్‌లో మోహరిం చింది. ఇది బెంగాల్ అస్థిత్వం, బెంగాల్ ప్రజల గౌరవంపై జరుగుతున్న దాడి. ప్రజాస్వామ్యా న్ని పరిరక్షించేందుకు బెంగాల్ మొత్తం ఒకటిగా నిలిచి బీజేపీ, అమిత్‌షా, మోదీకి గట్టి గుణపాఠం చెప్పాలి.మోదీపై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. 'అంతర్జాతీయ వేదికలపై కూడా ఆయన దృఢంగా మాట్లాడలేకపోతున్నారు.

## మమత, కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులకు
# బిర్యానీలు తినిపించారు

**బంగాల్:** బంగాల్ రెండో దశ ఎన్నికల ప్రచా రంలో భాగంగా నాడియాలో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్? షా టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. గతంలో బంగాల్‌లో మమతా బెనర్జీ, కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రభుత్వాలు ఉగ్రవాదుల పట్ల మెతక వైఖరి అవలంబించాయని ఆరోపించారు. కానీ 2014లో మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి సర్జికల్, ఎయిర్ స్ట్రైక్స్ లాంటి చర్యలతో ఉగ్రదాడులకు నిర్ణయాత్మకమైన సమాధానం ఇచ్చిందని అన్నారు."మమతా బెనర్జీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదులకు బిర్యానీలు తినిపిం చేవారు. 2014లో మోదీ సర్కార్ అధికా రంలోకి వచ్చాక, ఉరీలో దాడి జరిగితే మేము సర్జికల్ స్ట్రైక్ చేశాం. పుల్వామాలో దాడి జరిగితే ఎయిర్ స్ట్రైక్ నిర్వహించాం. పహల్గా ంలో దాడి చేసినప్పుడు, నేరుగా పాక్ గడ్డపైకి వెళ్లి ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదుల ను తుదముట్టించాం. ప్రధాని మోదీ ఈ దేశాన్ని



ఉగ్రవాదం నుంచి విముక్తి చేశారు.""ప్రధాని మోదీ ఈ దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తం చేశారు. ఇప్పుడు బంగాల్?లో బీజేపీ ప్రభుత్వా న్ని అధికారంలోకి తీసుకురండి. మేము చొరబాటుదారులను ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం. చొరబాటుదారుల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారని దీదీ అడుగుతున్నారు? దీదీ మీ సమయం ముగిసింది. మే 4వ తేదీన బీజేపీ ప్రభుత్వం రానుంది. బీజేపీ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత, మేము ఓటర్ల జాబితా నుంచి చొరబాడుదారులను తొలగిం చడమే బంగాల్ నుంచి వారిని ఏరిపారేస్తాం."

# అన్నదాతలకు గుడ్ న్యూస్
## సోమవారం నుంచే ఆ కార్యక్రమం ప్రారంభం



**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా (సోమవారం) నుంచి మే 23 వరకూ 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు గ్రామాలకు వెళ్లనున్నారని ఆయన వెల్లడించారు. ఈ మేరకు అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, అధికారులు, విద్యార్థులతో కూడిన 200 బృందాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ఈ బృందాలు ప్రతి వారం 400 గ్రామాలకు వెళ్లి రైతులతో నేరుగా సమావేశాలు నిర్వహిస్తాయని తుమ్మల పేర్కొన్నారు.గ్రామాల్లో పర్యటన సందర్భంగా 2.45 లక్షల మంది అన్నదాతలకు పలు అంశాలపై శిక్షణ ఇస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు. యూరియా వాడకం తగ్గింపు, సమతుల్య ఎరువులు, సాగునీటి పొదుపు, సేంద్రీయ వ్యవసాయంపై ప్రత్యేకంగా ఫోకస్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రైతులకు మేలు చేసేలా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న 8 రకాల వరి విత్తనాలను ఇప్పటికే గుర్తించినట్లు వెల్లడించారు. రకాల విత్తనాలను రైతులకు పంపిణీ చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ వానాకాలం సీజన్‌కు ముందే విత్తనాలను జిల్లాల వారీగా రైతులకు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.వీటిని అన్నదాతలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ ఏడాది తెలంగాణపై ఎల్ నినో

## ప్రజలు ఇబ్బంది పడకుండా..
# పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచాలి



**అమరావతి, ఏప్రిల్ 26:** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సరఫరా సోమవారం లోపు పెంచాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని వారికి స్పష్టం చేశారు. (సోమవారం) సాధారణ పరిస్థితులు రావాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రంగా ఉందని.. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాలో భారీ సంఖ్యలో పెట్రోల్ బంకులు మూతపడ్డాయంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆదివారం అమరావతిలో ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.

## ప్రతి ఊళ్లో పార్టీ జెండా
# ఎగురవేయండి.

**హైదరాబాద్ :**బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కుని ప్రతి గ్రామం, పట్టణం, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాలను ఎగు రవేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులతో కేటీఆర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ.. రేపు (ఏప్రిల్ 27న) తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరుగుతుందని తెలిపారు.ఇటీవల జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించిన నేపథ్యంలో, ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి ప్లీనరీని కేవలం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికే పరిమితం చేసినట్లు కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో పాటు మాజీ ప్రజాప్ర తినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లకు మాత్ర మే ఆహ్వానం ఉందని పార్టీ స్పష్టం చేసింది. తెలంగాణ భవన్‌లో పరిమిత సంఖ్యలోనే



ప్రవేశం ఉంటుందని, ఆహ్వానం ఉన్న వారు మాత్రమే హాజరుకావాలని, మిగిలిన నాయకు లు, కార్యకర్తలు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ కోరారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామం, మండలం, పట్టణం, జిల్లా కేంద్రాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఉదయాన్నే స్థానిక ప్రాంతాల్లో జెండా పండుగ ముగించుకుని, మధ్యాహ్నం 1:30 గంటల కల్లా హైదరాబాద్ చేరుకోవాలని దూర ప్రాం తాల నుంచి వచ్చే ప్రతినిధులకు సూచించారు.

సోమవారం,
ఏప్రిల్ 27, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# అతివేగం బలితీసుకున్న మరో ప్రాణం... బాలానగర్‌లో ఘోర ప్రమాదం



**బాలానగర్ ఏప్రిల్ 27 ( పీపుల్స్ న్యూస్):**బాలానగర్ ప్రాంతంలో మళ్లీ నిర్లక్ష్య డ్రైవింగ్ ఒక అమాయక ప్రాణాన్ని బలి తీసుకుంది. శనివారం రాత్రి జరిగిన ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. బాలానగర్ సీఐ టి. నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ నుంచి వై జంక్షన్ వైపు వెళ్తున్న లారీ (TS07UL1278) ఇందిరానగర్ యూ–టర్న్ వద్ద రోడ్డు దాటుతున్న పాదచారిని ఢీకొట్టింది.అతివేగంతో దూసుకొచ్చిన ఈ లారీ బలంగా ఢీకొట్టడంతో, బాధితుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఇందిరానగర్ నివాసి బానోత్ కిషన్ (45)గా గుర్తించారు. కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే బాలానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, డ్రైవర్ నిర్లక్ష్యం మరియు మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. బాలానగర్ ప్రాంతంలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ, వేగ నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఒక చిన్న నిర్లక్ష్యం... ఒక కుటుంబానికి తిరిగిరాని నష్టం. జాగ్రత్తగా డ్రైవ్ చేయండి -- ప్రాణాలు కాపాడండి.

# మే డే సందర్భంగా శ్రీశ్రీ నగర్‌లో ఘనంగా గోడ పత్రిక విడుదల


**-- సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ**




**బాలానగర్ ఏప్రిల్ 27 ( పీపుల్స్ న్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూసాపేట్ సర్కిల్, బాలానగర్ మండలంలోని శ్రీశ్రీ నగర్‌లో ఉన్న ఏఐటీయూసీ కార్యాలయం ఆదివారం కార్మికోద్యమ స్ఫూర్తితో కళకళలాడింది. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా గోడ పత్రికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే డే అనేది ప్రపంచ కార్మికుల పోరాట చరిత్రకు ప్రతీక అని, కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.కార్మిక వర్గాల అభ్యున్నతికి సంఘటిత పోరాటమే మార్గమని, ప్రతి కార్మికుడు తన హక్కులపై అవగాహన పెంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కె. మనోచారి, ఎం. దావీద్, కె. కృష్ణ చారి,నారాయణ,పాండు, పెంటయ్య తదితరులు పాల్గొని మే డే ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమం మొత్తం కార్మిక ఐక్యత నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది


# తండ్రిని గౌరవించలేని వ్యక్తి తెలంగాణ ప్రజలను ఎలా గౌరవిస్తారు?

**--- బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ధ్వజం**




**బాలానగర్ ఏప్రిల్ 27 ( పీపుల్స్ న్యూస్)** :సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ రాజకీయాల్లో తాజాగా చోటుచేసుకున్న పరిణామాలపై బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొత్తగా తెలంగాణ రాష్ట్ర సేన పార్టీని స్థాపించిన అనంతరం చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు జాతిపితగా గౌరవించే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)పై గౌరవం లేకుండా మాట్లాడటం అత్యంత బాధాకరమని అన్నారు. తండ్రిని గౌరవించలేని వ్యక్తి తెలంగాణ ప్రజలను ఎలా గౌరవిస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో కీలక పదవులు నిర్వహించి, ఆ పార్టీ ద్వారా గుర్తింపు పొందిన తరువాత ప్రస్తుతం అదే నాయకత్వంపై విమర్శలు చేయడం వారి వ్యక్తిగత విజ్ఞతకు వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు. తెలంగాణ సమాజం మొత్తం ఈ తరహా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తోందని, ప్రజలు ఎవరిని గౌరవించాలో, ఎవరిని తిరస్కరించాలో బాగా తెలుసని స్పష్టం చేశారు. ఇలాంటి రాజకీయ విమర్శలు వ్యక్తిగత పరిమితులు దాటి వెళ్లకూడదని, ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయకుండా నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# నూతన వదు వరులను ఆశీర్వదించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్





**అలేరు, ఏప్రిల్ 26 (పీపుల్స్ న్యూస్) :** అలేరు పట్టణం లోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్స్ లో ఆదివారం జరిగిన జుకంటి సుజాత – ఉప్పలయ్య కురుమ కుమారుడు రాజకుమార్ కురుమ – శ్రీవాణి ల వివాహ వేడుకలో ఆశీర్వధించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బంద్రు శోభారాణి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# బాలానగర్‌లో ఘనంగా దావత్-ఎ-ఇఫ్తార్... ముస్లిం సోదరులతో ఐక్యత సందేశం

**-- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




**బాలానగర్ ఏప్రిల్ 27 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దావత్–ఎ–ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ సోఫీ మరియు అల్లాపూర్ మాజీ కార్పొరేటర్ సబిహా గౌసోద్దీన్ సంయుక్తంగా నిర్వహించారు. హబీబ్ నగర్‌లోని వారి నివాసంలో పాటు బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో ఉన్న మస్జిద్–ఎ–నూరే మొహమ్మదియా వద్ద ఈ ఇఫ్తార్ విందు ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ప్రాంతీయ ప్రజలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి విశేష స్పందన చూపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. వారు ముస్లిం సోదరులకు ఖర్జూరాలు అందించి ఉపవాస దీక్షను విరమింపజేసి, సోదరభావాన్ని చాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, పవిత్ర రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు ప్రతీక అని పేర్కొన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాసాలు పాటిస్తూ, ప్రపంచ శాంతి కోసం ముస్లిం సోదరులు చేసే తరావీహ్ నమాజులు విశేషమైన సంప్రదాయమని వారు కొనియాడారు. సమాజంలో సౌహార్దం, పరస్పర గౌరవం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ వేడుకను విజయవంతం చేశారు.

# శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాలు

**-- విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు**




**బాలానగర్ ఏప్రిల్ 27 ( పీపుల్స్ న్యూస్):**కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలంలోని ఫతేనగర్ డివిజన్‌లో భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక వాతావరణం నిండిన విశేష కార్యక్రమం ఘనంగా జరిగింది. మహానుభావుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. భక్తుల హాజరుతో ప్రాంతం ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది. ,పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు భవిష్యత్తును ముందుగానే తెలిపిన మహానుభావుడని, ఆయన కాలజ్ఞానం నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజానికి ఆధ్యాత్మిక విలువలు, నీతి, నమ్మకం పెంపొందించడంలో స్వామివారి బోధనలు ఎంతో కీలకమని అన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్నం నుండి నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రాంత ప్రజల ప్రశంసలను పొందింది. ఈ మహోత్సవం ద్వారా భక్తి, సేవా భావం, సామాజిక ఐక్యత మరోసారి ప్రతిఫలించాయి. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కె. రెడ్డప్ప చారి (శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవాసమితి అధ్యక్షులు),పి. జయరాములు చారి (శ్రీ విరాట్ విశ్వకర్మ సంగం అధ్యక్షులు),జె. శ్రీధర్ చారి, హరి చారి, పి. మొనప్ప చారి, వి. మల్లయ్య చారి,బి.వెంకటేశం చారి,పి. కృష్ణమాచారి, వెంకటాచారి,ప్రకాష్ చారి, దత్తు చారి, వి. కృష్ణ, శ్రీనివాస చారి, జి. బ్రహ్మచారి, ఆంజనేయులు ఆచారి, మాణిక్యం చారి, పి. వసంత్ కుమార్ చారి, కె. శ్రీనివాస్ చారి, ఎస్. గోవింద్ చారి, మహేష్ చారి, వి. నగేష్ చారి, రవికాంత్ చారి, సుధాకర్ చారి, వేణుగోపాల్ చారి, వినోద్ చారి, ప్రభాకర్ చారి, టీవీ రాజు చారి,రామకృష్ణ చారి, దశరథ్ చారి, సంతోష్ చారి మరియు బాలానగర్ ప్రాంతానికి చెందిన విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# డిజిటల్ మార్కెటింగ్ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న 'ఫరెవర్ లివింగ్ ఇంపోర్ట్స్' కంపెనీ కంట్రీ సేల్స్ మేనేజర్ అరెస్ట్



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 26 (పీపుల్స్ న్యూస్) :** నగరంలోని మీర్‌చౌక్ పోలీసు స్టేషన్ పరిధిలో మల్టీ లెవల్ మార్కెటింగ్ మనీ సర్క్యులేషన్ పేరుతో భారీ మోసానికి పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... హర్యానా రాష్ట్రం, గురుగ్రామ్‌కు చెందిన హరీష్ కుమార్ సింగ్లా (61) 'ఫరెవర్ లివింగ్ ఇంపోర్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్' కంపెనీలో కంట్రీ సేల్స్ మేనేజర్గా పనిచేస్తున్నాడు. నిందితుడు డిజిటల్ మార్కెటింగ్ , ఫరెవర్ లివింగ్ ప్రొడక్ట్స్ ప్రచారం పేరుతో అమాయక ప్రజలను, ముఖ్యంగా 18 నుండి 24 ఏళ్ల మధ్య వయస్సు గల యువతను , గృహిణులను లక్ష్యంగా చేసుకుని ఈ మోసానికి పాల్పడుతున్నాడు. 'వర్క్ ఫ్రమ్ హోమ్' మరియు 'తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం' అంటూ సోషల్ మీడియాలో విలాసవంతమైన జీవితానికి సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తూ ప్రజలను ఆకర్షించేవాడు. ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ శిక్షణ తరగతుల పేరుతో రూ. 199 నుండి రూ. 249 వరకు రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేయడం.స్లో ట్రాక్ , మీడియం ట్రాక్, ఫాస్ట్ ట్రాక్ వంటి కాంబో ప్యాకేజీల పేరుతో భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేయడం. ఉత్పత్తుల అమ్మకం కంటే, కొత్త సభ్యులను చేర్పించడం ద్వారానే డబ్బు వస్తుందని నమ్మించి మనీ సర్క్యులేషన్ స్కీమ్ నడపడం. ఒక మ్యాక్‌బుక్, ఒక ఐ–ప్యాడ్ , మూడు స్మార్ట్‌ఫోన్‌లు.నిందితుల బ్యాంక్ ఖాతాల్లో ఉన్న సుమారు 3 కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేశారు.హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, చార్మినార్ జోన్ డీసీపీ కిరణ్ ఖారే మార్గదర్శకత్వంలో మీర్‌చౌక్ ఏసీపీ జి. శ్యామ్ సుందర్ మరియు వారి బృందం ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదివచ్చనే మల్టీ లెవల్ మార్కెటింగ్ , మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇటువంటి మోసపూరిత ప్రకటనలను నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దు. ఎవరైనా మిమ్మల్ని ఇటువంటి స్కీమ్‌లలో చేరమని ఒత్తిడి చేస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని చార్మినార్ డీసీపీ కిరణ్ ఖార్గే తెలిపారు.

# విడి నూనె విక్రయాలపై హైదరాబాద్ సిటీ పోలీసులు ఉక్కుపాదం








**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 26 (పీపుల్స్ న్యూస్)** ప్రజారోగ్యానికి హాని కలిగించే విడి నూనె విక్రయాలపై హైదరాబాద్ సిటీ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో ఆహార కల్తీని అరికట్టడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హెచ్ ఫెస్ట్ విభాగం, ఆదివారం బేగంబజార్‌లోని తన కార్యాలయంలో నూనె తయారీదారులు , సరఫరాదారులతో కీలక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ డీసీపీ మరియు హెచ్ ఫెస్ట్ ఇన్‌ఛార్జ్ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, , వంట నూనెల వ్యాపారంలో పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలపై వ్యాపారులకు దిశానిర్దేశం చేశారు.15 రోజుల గడువు.. ఆపై కఠిన చర్యలు:: వ్యాపారులు తమ పనితీరును మార్చుకోవడానికి డీసీపీ 15 రోజుల గడువు విధించారు. ఈ గడువులోగా విడి నూనె విక్రయాలను పూర్తిగా నిలిపివేసి, వంద శాతం ప్యాకేజింగ్ , బ్రాండింగ్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత కూడా నిబంధనలు ఉల్లంఘించే వారిపై భారతీయ న్యాయ సంహిత ఆహార భద్రత చట్టం కింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. మార్కెట్‌లో విక్రయించే ప్రతి నూనె ప్యాకెట్ లేదా టిన్ సీల్ చేయబడి ఉండాలి. విడి నూనె అమ్మడం చట్టరీత్యా నేరమ న్నారు. ప్రతి ప్యాకెట్‌పై తయారీ తేదీ (MFG Date), గడువు తేదీ (Expiry Date), బ్యాచ్ నంబర్, మరియు FSSAI లైసెన్స్ నంబర్‌ను స్పష్టంగా ముద్రించాలన్నారు. . వ్యాపారులు లాభం కంటే ప్రజల ఆరోగ్యానికే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి" అని డీసీపీ గారు హితవు పలికారు. అదేవిధంగా, వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, తక్కువ ధరకు వస్తుందని విడి నూనెను కొనుగోలు చేసి అనారోగ్యాల పాలు కావద్దని కోరారు. ఎక్కడైనా నూనె కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హెచ్ ఫెస్ట్ ఇన్‌స్పెక్టర్లు ఎన్. రంజిత్ కుమార్ గౌడ్, ఎం. అంజయ్య, సబ్–ఇన్‌స్పెక్టర్లు , నగరంలోని ప్రముఖ నూనె వ్యాపారులు పాల్గొన్నారు. అధికారులు తీసుకున్న ఈ చొరవను వ్యాపార సంఘాలు స్వాగతించాయి.



# అదిరిందయ్యా చంద్రం..!









- అక్రమ బట్టితో వలస ప్రాణాలు విలవిల.
- అధికారులేమో.. అక్రమ సంపాదన. !?
- ఇటుక బట్టీలలో నలుగుతున్న బాల్యం.

కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 26, (పీపుల్స్ న్యూస్)

దట్టమైన పొగ వస్తున్నా.. పొల్యూషన్ లేదంటుంది పొల్యూషన్ శాఖ, తవ్వకాలు జరుపుతున్న.. తమది కాదంటున్న మైనింగ్ .. చెరువు కలుషితమవుతున్న, తమకేం సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్న ఇరిగేషన్ ఈ శాఖల పనితీరు లోపం వలన పచ్చుటి గ్రామాలలో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. దుండిగల్ గండి మైసమ్మ రెవెన్యూ పరిధిలోని కోతి నారు చెరువు సమీపంలో కొనసాగుతున్న ఇటుక బట్టీల వ్యవహారమే ఇందుకు కారణం. శనివారం రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా అక్రమ ఇటుక బట్టీల నిర్వహణను తనిఖీ చేశారు. చెరువు పరిసరాల్లో జరుగుతున్న కార్యకలాపాలను నలుదిశలా పరిశీలించి వివరాలు సేకరించారు.అయితే, అధికారుల సందర్శనతో వ్యవహారం ఓ కొలిక్కి వస్తుందనుకున్న స్థానికులకు అధికారులు దిమ్మతురిగే షాక్ ఇచ్చారు. అక్రమంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై అధికారులు ఎలాంటి తక్షణ చర్యలు తీసుకున్నట్లు కనిపించకపోవడం స్థానికుల్లో అసంతృప్తి కలిగిస్తోంది. పర్యావరణానికి హాని కలిగించే ఈ బట్టీలు చెరువు పరిసరాలపై






ప్రభావం చూపుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

"పరిశీలనలు మాత్రమే జరుగుతున్నాయి... చర్యలు ఎప్పుడు?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుని చెరువు ప్రాంతాన్ని రక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఇటుక బట్టీల వల్ల వెలువడుతున్న పొగ, ధూళి కారణంగా సమీప గ్రామాల ప్రజలు శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పర్యావరణానికి హానికరంగా ఉన్న ఈ బట్టీలు కోతినారు చెరువు నీటి నాణ్యతను కూడా ప్రభావితం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.అత్యంత ఆందోళనకర అంశం ఏమిటంటే, ఈ బట్టీలలో చిన్నారులను పనికి పెట్టుకోవడం. విద్యనభ్యసించాల్సిన వయసులోనే బలవంతంగా శ్రమ చేయిస్తున్నారని బాలల హక్కుల పరిరక్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అసైన్డ్ భూములపై అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వెనుక అక్రమ లావాదేవీలున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి అక్రమ బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యాన్ని, చిన్నారుల భవిష్యత్తును కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలకు గుడ్ న్యూస్.. ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ

హైదరాబాద్, ఏప్రిల్ 26 : తెలంగాణలోని బలహీన వర్గాల మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళకు శుభవార్త చెబుతూ.. ఒక భారీ స్వయం ఉపాధి పథకానికి శ్రీకారం చుట్టింది. మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనే లక్ష్యంతో.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 1000 మంది మహిళలకు 100 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. నైపుణ్యం కలిగిన బీసీ మహిళలకు టైలరింగ్ ఆధారిత స్వయం ఉపాధి కల్పించి, వారి ఉత్పాదకతను పెంచి, టైలరింగ్ వ్యాపార అవకాశాలను విస్తరించుకునేందుకు, స్వయం సమృద్ధిగల పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఆటోమేటిక్ కుట్టు యంత్రాలను సరఫరా చేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది మహిళలు స్వయం ఉపాధిని పొంది, ఆర్థికంగా స్థిరపడే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ పథకం అమలు కోసం త్వరలోనే నోటిఫికేషన్



విడుదల చేసి, అర్హులైన మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మంత్రి పొన్నం ట్విట్టర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎంపిక ప్రక్రియ మొత్తం జిల్లా కలెక్టర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా జరగనుందని చెప్పారు. కేవలం కుట్టు మిషన్ల పంపిణీకే పరిమితం కాకుండా.. మహిళలకు అవసరమైన ఇతర వనరులను కూడా సమకూర్చడం ద్వారా వారిని పారిశ్రావి ౦కవేత్తలుగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. నియోజకవర్గానికి 1000 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం ద్వారా ప్రతి ప్రాంతంలోనూ మహిళా సాధికారతకు బలమైన పునాది పడనుందని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ ఈ పథకాన్ని కేవలం కుట్టు మిషన్ల పంపిణీగా మాత్రమే చూడటం లేదని..దాంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా వివిధ వృత్తుల్లో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కుట్టు మిషన్లు పొందిన మహిళలకు అవసరమైతే ఆధునిక డిజైనింగ్, కుట్టు పనిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా శాఖా పరంగా చర్యలు తీసుకోనున్నట్లు కీలక ప్రకటన చేశారు. కాగా, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిరుపేద, బలహీన వర్గాల మహిళలకు ఒక భరోసా లభించినట్లయింది. ఇంటి దగ్గరే ఉంటూ ఆదాయాన్ని గడించే మార్గం సుగమం కావడంతో మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవ ౖతున్న కుటుంబాలకు ఈ పథకం ఒక వరంగా మారనుంది. మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం వేసిన ఈ అడుగు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం



హైదరాబాద్, ఏప్రిల్ 26: గుట్కా, పాన్ మసాలా, ఖైనీ, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపు నిచ్చారు. మాదకద్రవ్యాల వాడకం హానికˇమని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఆది వారం రాయదుర్గంలోని సత్త్వ నాలెడ్జ్ పార్క్ వద్ద గ్లోబల్ ఓరల్ క్యాన్సర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నోటి క్యాన్సర్ అవగాహన మరా థాన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. మంత్రి శ్రీధర్ బాబు.. 10కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల దేశంలో నోటి క్యాన్సర్ కేసులు ప్రమాదకరంగా పెరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ప్రాణాలు కో ల్పోతున్నారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి' అని అన్నా రు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని యువతను ఉత్సాహపరిచారు. మరోవైపు సైబరాబాద్ సీపీ రమేశ్ 5కే రన్‌ను ప్రారంభించి, శాంతిభద్రతల పరిరక్షణతో పాటూ సామాజిక బాధ్యతగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. అలాగే డా. వకు ళాభరణం కృష్ణ మోహన్ రావు 2కే రన్‌ను ప్రారంభించి, క్యాన్సర్ రహిత సమాజం కోసం వైద్యులు, పౌరులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.


# జనగణనలో పాల్గొనాలంటూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ గవర్నర్ పిలుపు



హైదరాబాద్, ఏప్రిల్ 26: జనగణన కీలకమైన జాతీయ కార్యక్రమం అని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభివర్ణించారు. ఆదివారం హైదరాబాద్‌లోని లోక్‌భవన్‌లో జనగణన-2027 స్వీయ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగణన అనేది ప్రణాళిక, సుపరిపాలన, వనరుల పంపిణీకి పునాది అని పేర్కొన్నారు. కచ్చితమైన సమాచారం, లక్షిత సంక్షేమ పథకాల రూపకల్పనలో.. దేశ పురో గతి అంచనాలో ఈ జనగణన కీలకమని ఆయ న తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డిన తర్వాత జరుగుతున్న తొలి జనగణన ఇది అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా గుర్తు చేశారు. స్వీయ గణన ప్రగతిశీలమైన వ్యవస్థకు ఆద ర్శమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా చెప్పారు. ఈ జనగణనలో అంతా పాల్గొనాలని సందర్భంగా ప్రజలకు గవర్నర్ పిలుపునిచ్చారు..

# ఛీటింగ్ కేసులో సినీ నటి అషు రెడ్డి - పెళ్లి పేరిట రూ.9.35 కోట్లు మోసం చేసిందని ఫిర్యాదు

హైదరాబాద్: ఓ యువకుడిని పెళ్లి చేసుక ౦ంటానని నమ్మించి పలుమార్లు వాయిదాలు వేస్తూ రూ. 9.35 కోట్లు తీసుకుందన్న ఆరోప ణలపై తాజాగా సినీ నటి అషు రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులపై హైదరాబాద్ సీసీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ షేక్‌పేట్ వాసి యెనుము ల సత్యనారాయణ కుమారుడు వై.వి. ధర్మేంద్ర లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నా రు. 2018లో ఇండియాకు వచ్చిన సమయంలో అతనికి అషు రెడ్డి అలియాస్ వెంకట అశ్విని రెడ్డి కొయ్యి పరిచయమైంది. అవసరాల పేరిట డబ్బులు అడగటం : ఆమె అమెరికాలో చదువు పూర్తి చేసి సినిమాల్లో అవకాశాల కోసం హైద రాబాద్‌కు వచ్చినట్లు తెలిపింది. పరిచయమైన కొద్ది రోజుల్లోనే తనను ప్రేమిస్తున్నానని పెళ్లి



చేసుకుందామని తన కుమారుడు ధర్మేంద్రను నమ్మించిందని.. ఆ తర్వాత ఆర్థిక అవసరాల పేరుతో డబ్బులు అడగటం ప్రారంభించిందని సత్యనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా కారు, బంగారం, ఆస్తులు కొనుగోలు చేయిం చుకుని అవన్నీ ఆమె పేరిటే రిజిస్ట్రేషన్? చేయించుకుందని వారు తెలిపారు. ఆ తర్వాత అషురెడ్డి కుటుంబ సభ్యులు ధర్మేంద్రను కలిసి సంబంధాన్ని ఓకే చేస్తున్నామంటూ పండితుడిని పిలిపించి హడావుడి చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు : తరువాత అషు రెడ్డి మాత్రం ముఖం చాటేసి, పలుమార్లు అడిగినా పెళ్లికి నిరాకరించిందని, 2025 వరకు ఆమె తన కుమారుడి నుంచి రూ. 9.35 కోట్ల విలువ చేసే నగదు, బంగారం సుమారు 5 కిలోలు, ఫ్లాట్?లు, వాహనాలు కొనుగోలు చేయించుకుందని, అంతేకాకుండా అదనంగా ఆమె సోదరి కూడా రూ. 50 లక్షలు తీసుకుందని ధర్మేంద్ర తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. సీసీఎస్ పోలీసులు అషురెడ్డిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు ధర్మేంద్ర నుంచి అషు రెడ్డి ఏ రూపంలో డబ్బులు తీసుకుంది బ్యాంకు లావాదేవీలు ఉన్నాయా లేదా వస్తువుల రూపంలో తీసుకున్నారా? అనే కోణంలో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. సోషల్ మీడియాలో స్పందించిన అషు రెడ్డి : తనపై వచ్చిన ఆరోపణలపై నటి అషు రెడ్డి తాజాగా స్పందించారు. తన ప్రమేయం లేకుండా తన గురించి వార్తలు రాసినా, తప్పుడు ప్రచారం చేసినా లీగల్ యాక్షన్ తప్పదంటూ హెచ్చరి ౦చారు. ఈ మేరకు సోషల్? మీడియాలో పోస్టులో పెట్టారు.


# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి.. కవితకు లేదు

హైదరాబాద్, ఏప్రిల్ 26: సీఎం రేవంత్ రెడ్డి కర్కో టకుడు, రాష్ట్రంలో హిట్లర్ పరిపాలన సాగు తుందంటూ టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని టీపీసీసీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి తెలి పారు. సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు విత్ డ్రా చేసుకోవాలంటూ కవితను ఈ సంద ర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ప్రజల్లోకి వెళ్లాలని ఆమెకు సూచించారు. శనివా రం మేడ్చల్‌లో కొత్త పార్టీ పేరు ప్రకటించిన సందర్భంగా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్య పై ఆదివారం నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఎంపీ మల్లు రవి స్పందించారు. విమర్శించే హక్కు కవితకు లేదు..తెలంగాణలో రామ రాజ్యం నడుస్తుంటే కవితకు ఏ రకంగా హిట్లర్ రాజ్యం కనిపిస్తుందంటూ మల్లు రవి సందేహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ రాజ్యం నడుస్తుందో.. కవిత సభకు హాజరైన ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు. కొత్త పార్టీ పెట్టుకునే హక్కు కవితకు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తండ్రి, బిడ్డలు ఏమైనా మాట్లాడుకోవచ్చునని పేర్కొన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డిని.. కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కవితకు లేదన్నారు. అందుకే బీఆర్ఎస్ నుంచి



బయటకొచ్చింది..బీఆర్ఎస్, టీఆర్ఎస్ పార్టీల్లో కవిత 10 ఏళ్లు కీలక పదవులు అనుభవించిం దని కాంగ్రెస్ ఎంపీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవిత అరెస్టయి జైలుకు వెళ్లినప్పుడు బీఆర్ఎస్ సరిగ్గా స్పందించలేదన్నారు. అందుకే ఆ పార్టీ నుంచి ఆమె బయటకు వచ్చిందని కుండబద్దలు కొట్టారు. 10 ఏళ్లు అధికారంలో ఉండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎందుకు కల్పించలేదని ఆయన కవితను సూటిగా ప్రశ్నించారు. తాము ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. కేసీఆర్‌ను కవిత ఎందుకు ప్రశ్నించ లేదు.. ప్రజలకు మీరు ముక్క బియ్యం ఇచ్చారు.. కానీ తాము సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేబినెట్‌లో మహిళలకు ఎందుకు చోటు కల్పించలేదని మీ తండ్రి కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలే దంటూ కవితను ఈ సందర్భం గా ఆయన నిలదీశారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకుపోయారని మల్లు రవి మండిపడ్డారు. వారిద్దరికీ నోటీసులు ఇస్తాం. రా ష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా హరిప్రసాద్, కృష్ణ కిశోర్ పని చేశారంటూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి ఫిర్యాదు చేశారని మల్లు రవి తెలిపారు. ఈ నేపథ్యంలో హరి ప్రసాద్, కృష్ణ కిశోర్‌కు నోటీసులు ఇచ్చామన్నా రు. తాను అమెరికాలో ఉన్నానని కృష్ణ కిషోర్ చెప్పారని.. తన ఇంట్లో ఫంక్షన్ ఉందని హరి ప్రసాద్ లేఖ రాశారని ఎంపీ మల్లు రవి చెప్పారు. 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని వారిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. పార్టీకి నష్టం జరుగుతుంది..బాధ్యత గల పదవుల్లో ఉన్న వ్యక్తులు పార్టీకి ఇబ్బంది కలిగే విధంగా మీడియాలో మాట్లాడుతున్నారని ఎంపీ మల్లు రవి ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే పార్టీకి నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా ఇబ్బంది కలిగితే. ఎవరికైనా ఇబ్బంది కలిగితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ నేతలు, కేడర్‌కు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా ఇబ్బంది ఎదురైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. టీజీఎస్ ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు అన్నీ పరిష్కరించామని ఆయన గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో కార్మికులకు అన్యాయం జరగనీయమన్నారు. ఆర్టీసీ సమ్మెలో కార్మికుడు ఆత్మహత్య చేసుకుని చనిపోవడం దురదృష్టకరమని టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్, ఎంపీ మల్లు రవి చెప్పారు.

# నూతన వదు వరులను ఆశీర్వదించిన డీసీసీ అధ్యక్షులు బీర్ల అయిలెయ్య





**అలేరు, ఏప్రిల్ 26 (పీపుల్స్ న్యూస్) :** అలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్ లో జరిగిన మెరుగు కృష్ణమూర్తి - పద్మ కుమారుడు భానుప్రకాష్ - ఆధ్య ల వివాహ వేడుకలో ఆలేరు శాసనసభ్యులు, డీసీసీ అధ్యక్షులు బీర్ల అయిలెయ్య , రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండ్రు శోభారాణి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించారు.

# తెలంగాణలో తొలిసారి జనాభా లెక్కలు - ప్రారంభమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారి చేపట్టిన జనగణన రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచే ప్రారంభమైంది. మొదటి దశలో భాగంగా స్వీయగణన చేపడుతున్న అధికారులు ఇందుకోసం రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ౦వ.ఙవఅ-౦బ౦.స్త్రశీజ.ఱఅ ఉదయం 6 గంటల నుంచి అందుబాటులోకి వచ్చింది. స్వీయగణన తప్పనిసరి కాదని ఇదొక ఆప్షన్ మాత్రమే అని అధికారులు పేర్కొన్నారు. దేశంలో మొదటిసారి జరిగే సెల్ఫ్ ఎన్యుమరేషన్ చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని కొనియాడారు. నమోదు చేసుకున్న గవర్నర్, మంత్రి : జనగణనలో భాగంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా స్వీయగణనకు నమోదు చేసుకొని తన వివరాలు ఎంటర్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అధికారుల సమక్షంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్నారు. ప్రజలంతా ఇలాగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. జనగణనలో దేశంలోనే తెలంగాణ ప్రథమస్థానంలో ఉండేలా సెల్ఫ్ ఎన్యూమరేషన్ జరగాలని ఆయన ఆకాంక్షించారు. స్వీయ ధ్రువీకరణలో 33 ప్రశ్నలు : 16 ఏళ్ల తర్వాత దేశంలోని ఆయా రాష్ట్రాల్లో జనగణన జరుగుతుండగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రం మొదటి సారి జనాభా లెక్కల సేకరణను అధికారులు ప్రారంభించారు. 2 దశల్లో జరిగే జనగణనలోని మొదటి దశలోని స్వీయ ధ్రువీకరణ నేటి నుంచే ప్రారంభమైంది. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కోసం అధికారులు రూపొందించిన ప్రత్యేక పోర్టల్ ఉదయం 6 గంటల నుంచి అందుబాటులోకి వచ్చింది. వచ్చే నెల 10 వరకు జరిగే స్వీయ ధ్రువీకరణలో 33 ప్రశ్నలు ఉంటాయని జనగణన డైరెక్టర్ హోలికేరి తెలిపారు.

# 'వామపక్షాలు టీడీపీతో కాకుండా.. ప్రజారాజ్యంతో పొత్తు పెట్టుకొని ఉంటే.. రాష్ట్ర రాజకీయాలే మారిపోయేవి'

హైదరాబాద్ :తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వ కుంట్ల కవిత తెలంగాణ రాష్ట్ర సేన పేరిట కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసి ందే. బీఆర్ఎస్ పాత పేరు టీఆర్ఎస్ కలిసొచ్చేలా.. కవిత తన పార్టీకి ఈ పేరు పెట్టారు. తద్వారా టీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు తానే వారసుం౦ాలినని చాటి చెప్పే ప్రయత్నం చేశారు. కవిత పార్టీ గురించి విశ్లేషించే క్రమంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ రాజ కీయ పార్టీ విజయంతం కావడానికి కొన్ని లక్షణాలు తప్పనిసరిగా ఉండాలని నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. పార్టీకి బలమైన, చరిష్మా కలిగిన నాయకత్వం ఉండాలన్న ప్రొఫెసర్ నాగేశ్వర్.. క్షేత్రస్థాయిలో నిర్మాణం కూడా బలంగా ఉండాలన్నారు. పార్టీ ఏర్పాటుకు బలమైన కారణాలు ఉండాలని.. ఇతర పార్టీలు చేస్తున్న పనులు చేస్తూనే, అవి చేయలేని పనులు కూడా చేయాలన్నారు. అలాగే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాల్సి



ఉంటుందన్నారు. ఈ లక్షణాలు ఉన్నంత మాత్రాన కచ్చితంగా సక్సెస్ అవుతారని చెప్పలే మని.. కానీ ఈ లక్షణాలు అవసరమన్నారు. ఇంకా చాలా అంశాలు ప్రభావితం చేస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ, జాతీయ రాజకీయాల గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ఇవ్వాలనే నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ ఆంధ్రాలో కనుమరుగైంది. ఇవ్వాల్సిన టైంలో రాష్ట్రం ఇవ్వకపోవడంతో తెలంగాణలోనూ నష్టపో యింది. తెలంగాణలో అధికారంలోకి రావడా నికి కాంగ్రెస్‌కు పదేళ్లు పట్టింది" అన్నారు. "యూపీఏ-1 హయాంలో ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, విద్య హక్కు చట్టం, గృహ హింస చట్టం లాంటి అనేక ప్రజా అనుకూల చట్టాలను కాంగ్రెస్ పార్టీ తేవడంలో కీలక పాత్ర పోషించాయి. ఇవన్నీ కాంగ్రెస్ పట్ల, యూపీఏ పట్ల ప్రజల్లో సానుకూలత పెంచాయి. అయితే ప్రజలకు సంబంధం లేని అమెరికాతో అణు ఒప్పందాన్ని వ్యతిరేకించి యూపీఏకు మద్దతు ఉపసంహరించుకున్నాయి. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయి. వామపక్షాలకు తక్కువ సీట్లు వచ్చాయి. 2008 తర్వాత వామపక్షాల గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. మళ్లీ ఇంత వరకూ ఆ పార్టీలు కోలుకోలేకపోయాయి" అని ప్రొఫెసర్ నాగేశ్వర్ విశ్లేషించారు. "2009లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వామపక్షాల ముందు ప్రజారాజ్యం పార్టీతో లేదా టీడీపీతో పొత్తు పెట్టుకునే ఆప్షన్ ఉంది. కానీ లెఫ్ట్ పార్టీలు ప్రజారాజ్యాన్ని కాదని టీడీపీతో పొత్తుపెట్టుకున్నాయి. అయితే టీడీపీ ఓటర్లు వామపక్షాలను నమ్మలేదు. వామపక్షాల ఓటర్లు టీడీపీని నమ్మలేదు. దీంతో ఇద్దరూ మునిగారు. 2009లో గనుక లెఫ్ట్ పార్టీలు ప్రజారాజ్యంతో పొత్తు పెట్టుకొని ఉంటే.. అసలు కాంగ్రెస్ సొంతంగా అధికారంలోకి వచ్చేది కాదు. రాష్ట్ర రాజకీయాలే మారిపోయేవి. నిర్ణయాలు, అనుసరించే ఎత్తుగడలు, ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకున్నారనే అనేక అంశాలు రాజకీయ పార్టీ భవిష్యత్తును నిర్ణయిస్తాయి" అని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. కవిత ఇచ్చిన ఒక ఉపన్యాసంతోనే ఆమె రాజకీయ పార్టీ భవిష్యత్తును అంచనా వేయలేమన్న నాగేశ్వర్.. తాను మారిన టీఆర్ఎస్‌కు దూరం అయ్యాను కానీ టీఆర్ఎస్ లెగసీకి కాదని కవిత చెప్పకనే చెప్పిందన్నారు. ఆమె పార్టీ భవిష్యత్తు గురించి అప్పుడే ఒక నిర్ణయానికి రాలేమన్నారు.

# కబ్జాలకు కరెంటా..?!

## హైడ్రాకు కేటాయించిన స్థలమైన కబ్జా చేస్తామంటున్న ముఠా.! నోటరీ రాసిచ్చి.. పేదల రక్తం పిండుతున్న కబ్జా రాయుళ్లు

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 26 (పీపుల్స్ న్యూస్)**
హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూములపై అక్రమ ఆక్రమణలు మళ్లీ తలెత్తుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ మండలంలోని సర్వే నెంబర్ 307లో హైడ్రాకు కేటాయించినా తాము కబ్జా చేస్తాం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూమిని లక్ష్యంగా చేసుకుని ఒక కబ్జా ముఠా చురుకుగా వ్యవహరిస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ భూమి ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించబడినదిగా తెలిసినా, దానిపై అక్రమంగా కన్నేసిన కబ్జా రాయుళ్లు పేదలనే టార్గెట్‌గా ఎంచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నకిలీ పత్రాలు, నోటరీ ఒప్పందాలు తయారు చేసి "ఇది ప్రైవేట్ ల్యాండ్" అంటూ అమాయకులకు ప్లాట్లు అమ్ముతున్నారని సమాచారం.
తక్కువ ధరకు ఇల్లు లేదా స్థలం వస్తుందని నమ్మి పెట్టుబడి పెడుతున్న పేదలు, మధ్యతరగతి కుటుంబాలు చివరకు మోసపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని, ఒక్కో ప్లాట్ పేరుతో లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. నకిలీ నోటరీ పత్రాలు చూపిస్తూ, భూమి తమదేనని నమ్మబలికే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వానికి చెందాల్సిన విలువైన భూములు ముఠా చేతుల్లోకి వెళ్లిపోతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.
ఇక ఈ వ్యవహారంలో కొంతమంది రెవెన్యూ అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "అధికారులకు కావలసినంత ఇస్తాం... ఎలాంటి సమస్య రాదు" అంటూ కబ్జా దారులు బహిరంగంగానే చెబుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ అక్రమాలకు అధికారుల సహకారం ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానిక ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమి చుట్టూ గుర్తులు పెట్టడం, తాత్కాలిక కంచెలు వేయడం వంటి చర్యలతో కబ్జా ప్రయత్నాలుకొనసాగుతున్నాయని చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రభుత్వ భూమి పూర్తిగా అక్రమంగా చేతులు మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.
ఈ నేపథ్యంలో అధికారులు వెంటనే స్పందించి భూమిపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలని, అసలు హక్కుదారుల వివరాలను బయటపెట్టాలని, నకిలీ పత్రాలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పేదలను మోసం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, అక్రమ లావాదేవీలను అడ్డుకోవాలని కోరుతున్నారు.
ప్రభుత్వ భూముల రక్షణతో పాటు అమాయక ప్రజల డబ్బులు కాపాడటం కూడా అధికారుల బాధ్యత. కాబట్టి ఈ అంశాన్ని అత్యవసరంగా తీసుకుని, పారదర్శక విచారణ జరిపి నిజానిజాలను బయటపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.








**కబ్జాలకు కరెంటా...?**
కుత్బుల్లాపూర్ పరిధిలోని సర్వే నంబర్ 307లో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. ప్రభుత్వానికి, ముఖ్యంగా పోలీసులకు కేటాయించిన భూమిని కబ్జా చేసి గదులు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.
అయితే ఈ అక్రమ గదులకు కరెంటు కనెక్షన్లు ఎలా వచ్చాయనే అంశంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం లేకుండా ఇది సాధ్యం కాదని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు విద్యుత్ సరఫరా, మరోవైపు నల్ల కనెక్షన్లు ఇవ్వడం వల్ల అక్రమ గదుల సంఖ్య పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఇలాంటి అక్రమాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం కారణంగా కబ్జా దారులు మరింతగా ప్రోత్సాహం పొందుతున్నారని విమర్శిస్తున్నారు.
ఇప్పటికైనా జిల్లా అధికారులు, రెవెన్యూ విభాగం, పోలీసు శాఖ సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే నంబర్ 307లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేసి, ఇప్పటికే నిర్మించిన గదులను కూల్చివేయాలని కోరుతున్నారు. అలాగే అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.





# మేకప్" వేసుకుని పడుకుంటే ఏం జరుగుతుందో తెలుసా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

: ఈ రోజుల్లో మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే, ఈ విషయంలో కొందరు కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అవుతుంటారు. మరి, ఇవి మంచివో,కావో ఇప్పుడు తెలుసుకుందాం!మేకప్?పై మేకప్ వద్దు : ఆఫీస్ పూర్తవగానే నేరుగా ఫంక్షన్?కు వెళ్లాల్సి వచ్చినప్పుడు, చాలామంది ఉదయం వేసుకున్న మేకప్?పైనే తిరిగి టచప్ చేస్తుంటారు. కానీ, అలా చేయవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదని సూచిస్తున్నారు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుందట. చర్మం బాగా ఎండిపోయినట్లు, నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు.సన్?స్క్రీన్ తప్పనిసరి : చాలామంది మేకప్ వేసుకున్నాం కదా, ఇంక సన్?స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ, అది మంచిది కాదంటున్నారు నిపుణులు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, సూర్యుడి నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేది సన్‌స్క్రీన్ ఒక్కటేనట. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుందట. వాతావరణం లేదా సీజన్ ఏదైనా, ప్రతిరోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం తప్పనిసరి అని ఝుఎ–శీఎశ్రీఱఅఱఎ పేర్కొంది.సౌందర్య సంరక్షణకు 'రోజ్‌వాటర్' – మీరు ఎలా ఉపయోగిస్తున్నారు బ్రష్?లు క్లీన్ చేస్తున్నారా? : మనం రోజూ ఉపయోగించే మేకప్ బ్రష్‌లను తరచూ శుభ్రం



చేయాలంటున్నారు నిపుణులు. ఎందుకం టే, క్లీన్ చేయని బ్రష్‌లపై బ్యాక్టీరియా చేరుతుందట. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని చెబుతున్నారు. అందుకే, మేకప్?కి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం తప్పనిసరి.డ్రయర్‌తో తల ఆరబె డుతున్నారా? : ఉదయాన్నే లేచి, తలస్నానం చేసేసరికే ఆఫీస్‌కు టైం అవుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఉండదు. అందుకే చాలామంది హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్ చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు. కానీ, దానివల్ల జుట్టు ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. హెయిర్ డ్రయర్స్, స్ట్రెయిట్?నర్స్, కర్లర్స్ ఇవన్నీ ఎక్కువ వేడిని విడుదల చేస్తాయట. దీంతో జుట్టులో ఉండే సహజ నూనెలు ఆవిరైపో తాయి. కాసేపటికే జుట్టు నిర్జీవంగా గరుకుగ తయారవుతుంది. కాబట్టి, హెడ్‌బాత్? చేసిన తర్వాత జుట్టుని సహజంగా ఆరనిస్తేనే అన్ని విధాలా మేలు. అలాగే, తడిగా ఉన్న జుఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ముందు మీ ముఖానికి ఉన్న మేకప్?ను పూర్తిగా తొలగించుకోవాలట. లేదంటే, మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట.గడువు తేదీ గమనిస్తున్నారా? : మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలాగే ఉన్నా వాటిని వినియోగిస్తునే ఉంటాం. కానీ, వీటి గడువు తేదీని కూడా ఎప్పటికప్పుడు గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ గడువు తేది దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎక్స్‌పైరీ తేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిదట.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# చంద్రుని చేరుకునే తరుణం ఆసన్నమైంది- 'ఆర్టెమిస్ II కౌంట్‌డౌన్ స్టార్ట్

నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్ ×× మిషన్ ప్రయోగానికి సమయం ఆసన్నమైంది. ఈ మిషన్?ను ఏప్రిల్ 1, 2026న సాయంత్రం 6:24 గంటలకు () లేదా ఏప్రిల్ 2, 2026న ఉదయం 3:54 గంటలకు () ప్రయోగించేందుకు సిద్ధమయింది. ఈ మిషన్ ద్వారా నాసా దాదాపు 53 సంవత్సరాల తర్వాత (1972 నాటి అపోలో 17 తర్వాత) చంద్రుడిపైకి మానవులను మరోసారి పంపించేందుకు ప్రయత్నిస్తోంది.



వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ మిషన్?ను ప్రయోగించేందుకు ప్లాన్ చేశారు. అయితే ఇంధన లీకేజీలు, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చారు. ఎట్టకేలకూ ఇప్పుడు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రయోగానికి సంబంధించిన కౌంట్?డౌన్ ప్రారంభమయింది. మిషన్?లో భాగంగా ఏప్రిల్ 2, 2026న ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో ముగ్గురు పురుషులు, ఒక మహిళ బయలుదేరనున్నారు.క్రిస్టినా కోచ్ (మిషన్ స్పెషలిస్ట్)జెరెమీ హాన్సెన్, కెనడియన్ వ్యోమగామి (మిషన్ స్పెషలిస్ట్)నాసా ఈ నలుగురు వ్యోమగాములను భూమి నుంచి మునుపెన్నడూ లేనంత దూరం పంపించేందుకు ప్రయత్నిస్తోంది. దీనిలో భాగంగా ఓరియన్ స్పేస్?క్రాఫ్ట్ వ్యోమగాములను భూమి నుంచి 2,30,000 మైళ్లకు పైగా ఉన్న చంద్రుడి అత్యంత దూరపు బిందువు వద్దకు తీసుకువెళ్లి, తిరిగి "ఫ్రీ–రిటర్న్" పథంలో భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ చారిత్రాత్మక మిషన్?లో వ్యోమగాములు దాదాపు 10 రోజులు చంద్రుని చుట్టూ కక్ష్యలో ప్రయాణించనున్నారు.ఈ స్పేస్ మిషన్?ను రియల్ టైమ్‌లో ట్రాక్ చేసేందుకు వీలుగా నాసా ఇటీవలే "ూ=ూ౭౦"ని కూడా పరిచయం చేసింది. దీంతో భూమిపై నుంచే "ఆర్టెమిస్ ××" మిషన్‌ను నిజ సమయంలో ట్రాక్ చేసే అవకాశం లభిస్తుంది. ఇంకా చీూూూ యాప్ "ఆగ్మెంటెడ్ రియాలిటీ" ట్రాకర్ ద్వారా ఈ అనుభవాన్ని మరింత విస్తరిస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.ఈ మిషన్ ఎందుకు?: అన్నీ సవ్యంగా సాగితే ఈ మిషన్ చంద్రునిపై స్థిరమైన మానవ ఉనికిని స్థాపించాలనే నాసా ఆశయంలో కీలకమైన మైలురాయిగా నిలవనుంది. ఇది భవిష్యత్తు మూన్? మిషన్?లకు మార్గాన్ని సుగమం చేయడంతో పాటు అంగారక గ్రహానికి సిబ్బందితో కూడిన మిషన్‌కు పునాదిగా

# ప్రాణాయామంతో "ఒత్తిడి' తగ్గుతుందా? - నిపుణులు ఏమంటున్నారంటే!



ప్రస్తుతం చాలామంది జీవితాల్లో యోగా ఓ భాగమైపోయింది. దీనివల్ల శారీరకంగానే కాదు, మానసికంగానూ ఎన్నో ప్రయోజనాలను పొందచ్చు. అయితే, యోగా అంటే ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలామంది. దాంట్లో ప్రాణాయామం కూడా ఉంటుంది. యోగాసనాలు శరీరాన్ని ఫిట్?గా, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడితే ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు తోడ్పడుతుంది. మానవ శరీరంలో ఉండే ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన అనే పంచ ప్రాణాలను అనుసంధానం చేసేందుకు ప్రాణాయామం ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పంచ ప్రాణాలు జీవక్రియ, జీర్ణక్రియ, రక్త సరఫరా, నరాల వ్యవస్థ, విసర్జనలు చక్కగా పని చేసేందుకు దోహదపడతాయని అంటున్నారు. ఈ క్రమంలో ప్రాణాయామం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!గుండె లయ : ప్రాణాయామం హృదయనాళ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. లోతైన శ్వాస అనేది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరాన్ని ప్రశాంత పరుస్తుందని పేర్కొంటున్నారు. ప్రాణాయామం క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా సహాయపడుతుందని చీధ్యయనం పేర్కొంది.నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ! – 'నైట్ టెర్రర్' వేధిస్తోందా? ఊపిరితిత్తులను ఆక్సిజన్‌తో నింపడానికి : ప్రాణాయామం ప్రధానంగా శ్వాస తీసుకునే పద్ధతిని క్రమబద్ధీకరిస్తుంది. ఇది అతిగా శ్వాస తీసుకోవడాన్ని తగ్గించి, శరీరంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అంతేకాదు, శ్వాసనాళాల సంకోచాన్ని అరికట్టి ఆయాసం రాకుండా చేస్తుందంటున్నారు నిపుణులు. ఇది శ్వాసకండరాల బలాన్ని పెంచి, ఊపిరితిత్తులలోని ఐదు విభాగాలకు ఆక్సిజన్ అందేలా చేస్తుందని చెబుతున్నాం. వేగస్ నరాల ఉత్తేజితం: వేగస్ నరం జీర్ణక్రియ, గుండె వేగం, శ్వాస నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. డయాఫ్రమాటిక్ శ్వాస (కడుపు భాగం కదిలేలా, నెమ్మదిగా, లోతుగా పీల్చే శ్వాస) ఈ నరాన్ని ఉత్తేజితం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది, శ్వాసకోశ వ్యవస్థను పెంచుతుంది, ఉబ్బసం వంటి రోగలక్షణ పరిస్థితులలో సహాయపడుతుందని ర్నల్ ప్రచురించింది.శరీర, మనస్సు ఒత్తిడి నివారణ: రక్తం, ఊపిరితిత్తుల్లో, ఇతర అవయవాల్లో ఆక్సిజన్ సరఫరా వేగంగా జరిగి వాటి పనితీరు మెరగుపడుతుందంటున్నారు నిపుణులు. శరీరంలో సానుకూల, ప్రతికూల ఒత్తిడిపై ఫలితాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. శ్వాస వ్యాయామాలు నాడీ వ్యవస్థను శాంతపరిచి, మెదడుకు ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతాయట. ప్రాణాయామం ఆందోళన నుంచి ఉపశమనం కలిగించి ప్రశాంత స్థితికి చేరుస్తుంది.ప్రశాంతమైన నిద్ర : ఉదయాన్నే ప్రాణాయామం చేయడం వల్ల రోజంతా క్రమబద్ధమైన లయ ఏర్పడుతుంది. అనులోమ, విలోమ, భ్రమరి వంటి పద్ధతులు శరీరంలో మెలటోనిన్ నిమెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ దకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. భ్రమరి ప్రాణాయామం వల్ల ఏకాగ్రత, నిద్ర నాణ్యత, పారాసింపథెటిక్, శ్వాసకోశ పనితీరు మెరుగుపడుతుందనిప్రచురించింది. గ్లూకోజ్ నియంత్రణ : తక్కువ ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది కండరాలు, కాలేయంలో గ్లైకోజెన్ నిల్వను మెరుగుపరుస్తుంది. ప్రాణాయామం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణుల. రోగనిరోధక శక్తి : లోతైన శ్వాస ద్వారా అందే ఆక్సిజన్ వ్యాధికారక క్రిములతో పోరాడటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త ప్రసరణ మెరుగుపడటం వల్ల తెల్ల రక్త కణాలు శరీరమంతా వేగంగా సరఫరా చేయబడి, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు.స్పష్టత, ఉత్పాదకత : మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల ఏకాగ్రత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడ ాయంటున్నారు నిపుణులు. ఇది రోజంతా మానసిక స్థిరత్వం, ఉత్సాహంగా ఉంచుతుంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యం - "జెన్ జెడ్" కొత్త బాటలు ఇవే!



జెన్ జెడ్‌లు, ఈ పేరు వినగానే గుర్తుకువచ్చేది వారి వింతైన విధానాలే. నచ్చినవి చేస్తూ, స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. అలాంటి కోవలోకి మరో విప్లవాన్ని తీసుకువచ్చారు. దాన్ని రీసెట్ జనరేషన్ ట్రెండ్?గా పిలుస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ంఆర్ = మైక్రో రిటైర్?మెంట్ : టేక్ బ్రేక్ బిఫోర్ యు బ్రేక్ అనే సూత్రంతో నేటి యువత మైక్రో రిటైర్‌మెంట్‌ను తెరమీదకు తెస్తోంది.కెరీర్?లో విరామం అనేది అలసిపోయిన వారికోసం మాత్రమే కాదనీ, లైఫ్?ని డిజైన్ చేసుకునే ప్రణాళికలోనే భాగమని జెన్?జీలు చెబుతున్నారు.ఐదేళ్ల పాటు పనిచేసి 6 నుంచి 12 నెలలు విశ్రాంతి తీసుకుని కొత్త ఉత్సాహం, నైపుణ్యాలతో మళ్లీ పనిలో చేరడమే దీని ఉద్దేశం.ప్రస్తుతం సంపన్న భారతీయులు మొత్తం జీవితంలో రెండు, మూడు విరామాలు తీసుకునే ట్రెండ్ నడుస్తోంది.తొలిసారి తీసుకున్న స్వల్ప విరామం తర్వాత 87 % జీవన నాణ్యత మెరుగుపడి దని నివేదికలు చెబుతున్నాయి.దీనివల్ల మానసిక, శారీరక ఉల్లాసం పెరగడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు.లెస్ = లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్ : కంటికి నచ్చినవన్నీ కొనే 'హాల్ కల్చర్'?కు తెరదించుతూ 'లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్' అనే కొత్త ట్రెండు తీసుకువస్తున్నారు.డి–ఇంఫ్లూయెన్సింగా చెప్పుకొంటున్న ఈ పోకడను సామాజిక మాధ్యమాల్లో కూడా మద్దతు లభిస్తోంది. కుప్పలు, కుప్పలుగా వస్తువులను కొనకుండా 'ఇది నాకు నిజంగా అవసరమా?' అని ఆలోచించడమే డీ–ఇన్‌ఫ్లూయెన్సింగ్.

ఇందులో భాగంగా ఏది తీసుకున్నా 'నాకు ఇది అవసరమా కాదా' అని ఆలోచించి ఖర్చు చేయడమే వీరి సక్సెస్ మంత్రగా చెప్పకొంటున్నారు.ఇలాంటి బంధాలను వదులుకుంటేనే మంచిదట – నిపుణుల సూచనలు ఇవే!జెన్ = జీరో ఎక్సెస్ నాయిస్, ప్రశాంతతే పరమావధి : టార్గెట్?లు, మీటింగ్?లు, డెడ్? లైన్లు ఇలా ఎన్నో కారణాలతో నేటి ఉద్యోగుల్లో ప్రశాంతత కొరవడుతుండటంతో జీరో ఎక్సెస్ నాయిస్ (జెన్) ఫార్ములాను పాటిస్తున్నారు.

మనశ్శాంతినే స్టేటస్ గుర్తుగా మార్చుకోవడం దీని ముఖ్య ఉద్దేశం.దీనికోసం వీలు చేసుకొని మరీ ప్రకృతి ఒడిలో సేద తీరుతూ ప్రశాంతమైన ఉదయాలను ఆస్వాదించడానికి మొగ్గు చూపుతున్నారు.భారత్?లో 'వెల్‌నెస్ టూరిజం' 12 % పెరగడమే ఇందుకు నిదర్శనం.టైడ్ = టైం డిపెండెంట్, డిజిటల్ ఈక్విటీ సమయంపై స్వేచ్ఛ : 9 నుంచి 5 గంటల పని వేళలకు విముఖత ప్రకటిస్తూ టైమ్ డిపెండెంట్, డిజిటల్ ఈక్విట= ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగుతోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ=ి కి (టీఐడీఈ) స్వాగతం పలుకుతున్నారు.దీనింవారి పరిభాషలో టైడ్ అని పిలుస్తున్నారు. సామగ్రిలో కాదు స్వేచ్ఛలో పెట్టుబడి పెట్టాలి అనేది వీరి నియమంగా మారుతుంది.దీని ద్వారా రియల్ ఎస్టేట్ వంటి స్థిరాస్తుల్లో కాకుండా క్షణాల్లో డబ్బుగా మలచగలిగే స్టాక్స్, సిప్?లో పెట్టుబడులు పెట్టడం ట్రెండ్?గా మారింది.ల కోసం కాకుండా ఇష్టంగా చేయాలనిపించే పని ప్రదేశాన్ని ఎంచుకోవడమే ఇందులోని ముఖ్య ఉద్దేశం.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పని ప్రదేశాల్లో ఫ్రీలాన్సింగ్ సేవలు 46.6 శాతం పెరగడం ఈ పోకడను సమర్థిస్తోంది.

ఎనర్జీ = ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగు తోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ= ఇంటెన్షనల్ పేరెంటింగ్ : తక్కువ మంది పిల్లలు, అదీ ఆలస్యంగా, అంటూ ఇంటెన్షనల్ పేరెంటింగ్ అనే ధోరణి జెన్? జెడ్?లో పెరుగుతోంది.

ఆర్థికంగా, మానసికంగా సిద్ధపడిన తర్వాతే అదీ ముప్పై, నలభై ఏళ్లకైనా సరే అప్పుడే పిల్లల్నికంటున్నారు.ఎక్కువ మంది సంతానం కంటే ఒక్కరిని కని అన్ని సౌకర్యాలు అందించడం మంచిదని వీరు భావిస్తున్నారు.మన దేశంలో నలభై ఏళ్ల తర్వాతే తొలి బిడ్డకు జన్మనిచ్చే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడమే దీనికి నిదర్శనం.ఆర్థిక ప్రణాళిక ఉంటేనే :ఈ రీసెట్ పద్ధతి వినడానికి బాగున్నా, దీని వెనుక ఆర్థిక ప్రణాళిక పక్కాగా ఉండాల్సిందే.అందుకే యువత ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్, రిటైర్ ఎర్లీ సూత్రాన్ని అమలు చేస్తోంది.తక్కువ వయసులోనే అవసరమైన పొదుపు చేస్తున్నారు. తద్వారా ఉద్యోగం వదిలేసినా, ఆర్థికంగా ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడుతున్నారు.కంపెనీలు కూడా ఈ మార్పును గమనించి, తమ ఉద్యోగులకు తగిన విరామాలు ఇచ్చేలా పాలసీలను మారుస్తున్నాయి.40 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగం కంటే, చిన్నచిన్న విరామాలు మనిషిని మరింత సమర్థంగా మారుస్తాయని నేటి తరం నమ్ముతుంది.

సోమవారం, ఏప్రిల్ 27, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఇల్లందు ప్రెస్ క్లబ్ కార్డును ఆవిష్కరించిన ఇల్లెందు శాసనసభ్యులు కనకయ్య

– ప్రజలకు అన్యాయం జరుగుతే నిగ్గ తేల్చే విధంగా పాత్రికేయులు ప్రయత్నం చేయాలి





ఇల్లందు న్యూస్ :- ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను ఆ ప్రాంత అభివృద్ధిని జరుగుతున్న తీరును పాత్రికేయులు తమ కలం ద్వారా నిజాలు రాయాలని, ప్రజలకు అన్యాయం ఏమాత్రం జరిగినా నిగ్గ తేల్చేవిదంగా విధంగా పాత్రికేయులు పనిచేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇల్లందు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గుర్రం రాజేష్, సి హెచ్. సంతోష్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు మాటేటి మధు, ప్రధాన కార్యదర్శి తాడూరు శేఖర్, కోశాధికారి గౌరిశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షులు ఆవుల భాస్కర్, కల్లేపల్లి రవి, సహాయ కార్యదర్శులు షేక్ రఫీ,,గూగులోత్ రాజేష్, షేక్ చాంద్ పాషా, శివశంకర్, ప్రచార కార్యదర్శి దాస్యం సురేంద్రబాబు మిగతా కార్యవర్గ సభ్యులు కమిటీ మెంబర్లు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి ఆయన చేతుల మీదుగా ఇల్లందు ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సెల్ ఫోన్ నెంబర్ల డైరీలను ఆవిష్కరిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ గతంలో పేపర్ కు మండలానికి పట్టణానికి ఒకే వారు ఉండేవారని, నేడు పేపర్లు పెరిగి నేడు అనేక పత్రికలు రావడం మూలంగా నిజాన్ని వెలికి తీసే బాధ్యత నేడు ఎక్కువ మందికి లభించిందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆ ప్రాంత అభివృద్ధి పట్ల సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీపీలో ఎమ్మెల్యేలు వారికున్న బాధ్యతను విధానాన్ని మరిచిపోయి పని చేసినప్పుడు ఏ మాత్రం తేడా చూపించినప్పుడు ప్రజలకు జవాబు దారిగా నిజాన్ని నిగ్గ తెల్చే విధంగా తమ కలం పని చేయాలని శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ మంచికి మంచి చెడు చెడు రాసే విధంగా ప్రయత్నం చేయాలని ఒక సూచన చేస్తున్నానని అని ఆయన తెలిపారు. నాయకులకు విలేకరులకు నిజాలు అబద్ధాలు రెండు ఉంటాయని కానీ ప్రజలకు మాత్రం నిజాలే తెలపాలని నిజాలే వారికి కావాలని నిజం మాత్రమే విలేకరులు చెప్పాలని అని ఆయన అన్నారు. ప్రజా ప్రతినిధిలు పాత్రికేయులు ప్రజల కోసం పని చేయాలని ఏదన్నా రహదారి వేసిన సంక్షేమ పథకం గురించి చెప్పిన అది ఆ ప్రాంతం వరకే ఉంటుందని, పాత్రికేయులు రాసే వార్త గల్లి నుంచి ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధులకు ప్రభుత్వానికి చేరవేసే విధంగా పాత్రికేయుల కృషి చేయాలని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిగా వుంటూ ప్రజలకు ఏ విధమైన అన్యాయం జరిగినా నిగ్గ తేల్చే విధంగా ప్రతి పాత్రికేయుడు ప్రయత్నం చేయాలి అని తెలిపారు. డి. వీరన్న,మహేందర్ రెడ్డి, అబ్బూరి డానియల్, బత్తుల రాధాకృష్ణ, కే.సతీష్, వి.రాజు ఎస్ ప్రసాద్, ఐ ఎన్ టియు సి నాయకులు గోచికొండ సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# మే 9, 10 తేదీల్లో అరుణోదయ సాంస్కృతిక శిక్షణ తరగతులు

– శ్రమజీవుల పోరాటాలే కళలకు మూలం
– జిల్లా కార్యదర్శి వాసం బుచ్చిరాజు




అశ్వారావుపేట,: మండల పరిధిలోని కోయరంగాపురం గ్రామంలో ఆదివారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మండల కమిటీ సమావేశం ఉత్సాహంగా నిర్వహించబడింది. సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ అనుబంధ సంఘమైన ఈ సమావేశానికి జల్లి నాగమణి అధ్యక్షత వహించారు. వచ్చే నెల (మే) 9, 10 తేదీలలో కోయరంగాపురం గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మండల స్థాయి శిక్షణ క్యాంపును నిర్వహించనున్నట్లు నాయకులు ఈ సందర్భంగా ప్రకటించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరుణోదయ జిల్లా కార్యదర్శి వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ ఆట, పాటలు కష్టజీవుల చెమట చుక్కల నుండి, వారి పనిలో నుండే ఉద్భవించాయన్నారు. శ్రమజీవుల పోరాటాలే నిజమైన కళలకు మూలమని, ప్రజల సమస్యలను, వారి పోరాట స్ఫూర్తిని పాటల ద్వారా చైతన్యపరచడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన లక్ష్యమన్నారు. మే 11, 12, 13 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరగనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని బుచ్చిరాజు పిలుపునిచ్చారు. ఈ మహాసభల ప్రచారంలో అరుణోదయ కళారూపాలు కీలక పాత్ర పోషించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో అరుణోదయ మండల కార్యదర్శి కంగాల చిన్న వంగరావు, నాయకులు సరియం గౌష్, కోడె మంగరాజు, సోడెం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండలంలో మేడే పోస్టర్ల ఆవిష్కరణ చేసిన టియుసిఐ




ఇల్లందు న్యూస్:- ఇల్లందు మండలంలోని పోలారం, కొమరారం, మాణిక్యారం, మసివాగు, దేశ తండ గ్రామపంచాయతీ కేంద్రంలో మే మొదటి తేదీన జరుపుకునే మే డే కార్మికుల కర్షకుల పండగ సందర్భంగా ఆదివారం టి యు సి ఐ సంఘ నాయకులు మేడే పోస్టర్ల ద్వారా ప్రచారం చేశారు. చికాగో పోరాట అమరవీరులప్రాణత్యాగాలు, ఉద్యమాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోం దని, మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై కార్మికవర్గం ఉద్యమించాలని టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, రేస్ బోస్ పాయం వెంకన్న పిలుపు నిచ్చారు. ఆదివారం పోలారం కొమరారం దేశీయ తండా, మాణిక్యారం మసివాగు సెంటర్లలో హమాలీ గ్రామ పంచాయతీ సొసైటీ హమాలీల ఆధ్వర్యంలోపోస్టర్లను ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూప్రతి సంవత్సరం మేడే సందర్భంగా టియుసిఐ జాతీయ రాష్ట్ర కమిటీలు డిమాండ్స్ రూపొందించి పిలుపునిస్తాయని,ఈసారి. దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు. పరాయి పాలనలోనే కార్మిక సంఘం పెట్టుకునే హక్కును కనీస వేతనాల హక్కును సాధించుకున్న చట్టాలను మన ఓట్లతో గెలిచిన మన పాలకులే కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు ఏహక్కులు లేకుండా కట్టుబానిసలుగా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను తెలంగాణలో అమలు చేయకుండా శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.మేడే ను కార్మికవర్గం స్ఫూర్తిగా తీసుకొని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని, అన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న మోదీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఉపసర్పంచ్ శ్రీరామ్ కోటయ్య, గాంధీ, సత్యనారాయణ, లక్ష్మయ్య, వీరన్న,లస్కర్,లక్ష్మణ్ సొసైటీ హమాలీ వీరన్న సునీల్ కౌసల్య హమాలి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి తన వివాహ వేడుక కు ఆహ్వానించిన సర్పంచ్ కిషోర్





కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం, సారపాక మేజర్ గ్రామపంచాయతీ, సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, వివాహ వేడుక డా: శ్రావణి ప్రియ తో మే 1వ తేదీన న్యూ పాల్వంచ, సుగుణ గార్డెన్స్ నందు పెద్దలు ఇరు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయగా తన వివాహ వేడుకకు హాజరుకావాలని పంచాయతీ రాజ్ ఉ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, మహిళ ఉ శిశు సంక్షేమ శాఖ మంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ములుగు జిల్లా, మంత్రి ధనసరి అనసూయ( సీతక్క) ను ములుగు జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తన వివాహ వేడుకకు తప్పనిసరిగా రావాలని వివాహ వేడుక శుభలేఖను మంత్రి సీతక్కకు అందజేసిన సారపాక సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్, కిషోర్ శివరాం నాయక్ తో వారి శ్రేయోభిలాషులు,
పోట్రు ఏసుబాబు, దుగ్గెంపూడి శేషి రెడ్డి, పాల్గొన్నారు

# మీ పిల్లల స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉందా.. అయితే ఈ సమస్యలు వస్తాయి జాగ్రత్త..



ఆధునిక పేరెంటింగ్‌లో పిల్లల స్క్రీన్ టైమ్‌కు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదనే ఆందోళన పెరుగుతోంది. అయితే ఇప్పుడు ఇది పిల్లల అభివృద్ధిపై ప్రభావం చూపుతున్న నిశ్శబ్ద మహమ్మారిగా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా దేశంలో పిల్లల్లో మాట ఆలస్యం కేసులు పెరుగుతుండటానికి అధిక స్క్రీన్ టైమ్ ప్రధాన కారణంగా గుర్తిస్తున్నారు. పిల్లలు మొదటి మాట పలకకముందే వారి మెదడు కమ్యూనికేషన్‌కు సిద్ధమవుతుంది. జీవితంలోని మొదటి మూడు సంవత్సరాలు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకం. ఈ సమయంలో తల్లిదండ్రులతో జరిగే ప్రతి చిన్న సంభాషణ కూడా భవిష్యత్తులో మాట్లాడే సామర్థ్యానికి బలమైన పునాది వేస్తుంది. పిల్లలు మాట్లాడటం నేర్చుకోవడం పాసివ్‌గా జరగదు. వారు ముఖాముఖి సంభాషణల ద్వారా, తల్లిదండ్రుల ముఖ కవళికలకు స్పందించడం ద్వారా, శబ్దాలను అనుకరించడం ద్వారా నేర్చుకుంటారు. ఈ సహజ సంభాషణలు తగ్గి, వాటి స్థానంలో స్క్రీన్ వినియోగం పెరిగితే, పిల్లల మెదడుకు అవసరమైన కమ్యూనికేషన్ ప్రేరణ తగ్గిపోతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. సరైన సమయంలో మాటలు రాకపోతే.. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ట్యాబ్‌లు చిన్నారుల రోజువారీ జీవితంలో భాగమయ్యాయి. చాలా సందర్భాల్లో తల్లిదండ్రులు పిల్లలను శాంతపరచడానికి స్క్రీన్‌లను ఉపయోగిస్తున్నారు. ఇది తాత్కాలికంగా సహాయపడినా, దీర్ఘకాలంలో మాట అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతుంది. తల్లిదండ్రులతో మాట్లాడే అవకాశాలు తగ్గిపోవడం వల్ల భాషా అభివృద్ధి దెబ్బతింటుంది. అలాగే బ్యాక్‌గ్రౌండ్‌లో టీవీ నడుస్తుండటం కూడా పిల్లల మెదడుపై ఒత్తిడిని పెంచి, మాట నేర్చుకునే ప్రక్రియను మందగిస్తుంది. పిల్లలలో మాట ఆలస్యం లక్షణాలను తల్లిదండ్రులు గుర్తించడం చాలా ముఖ్యం. ఒక సంవత్సరానికి పిల్లలు కొన్ని శబ్దాలు చేయాలి, తమ పేరును గుర్తించాలి. 18 నెలల వయస్సులో కొన్ని పదాలు పలకాలి. రెండు సంవత్సరాల వయస్సులో సులభమైన వాక్యాలు మాట్లాడగలగాలి. పిల్లలు కంటి కాంటాక్ట్ ఇవ్వకపోవడం, పేరుకు స్పందించకపోవడం, మాటల బదులు సంకేతాలతోనే కమ్యూనికేట్ చేయడం, పదాల వినియోగం తక్కువగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే, అది మాట ఆలస్యానికి సంకేతంగా భావించాలి. చాలా సందర్భాల్లో అధిక స్క్రీన్ టైమ్ ఈ సమస్యకు కారణంగా ఉంటుంది. స్క్రీన్ వినియోగాన్ని తగ్గించాలి.. భారతీయ కుటుంబాల్లో న్యూక్లియర్ ఫ్యామిలీ వ్యవస్థ, బిజీ జీవనశైలి, గాడ్జెట్‌ల పెరుగుదల వల్ల స్క్రీన్ టైమ్ పిల్లల రోజువారీ జీవితంలో కీలక భాగమైంది. ఎడ్యుకేషనల్ వీడియోలు కూడా నిజ జీవిత అనుభవాలకు ప్రత్యామ్నాయం కావని నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధికి చిన్న వయస్సులోనే స్క్రీన్ వినియోగంపై నియంత్రణ అవసరం. రెండు సంవత్సరాల లోపు పిల్లలకు స్క్రీన్ టైమ్ పూర్తిగా నివారించడం మంచిది. రెండు సంవత్సరాల పైబడిన పిల్లలకు రోజుకు గరిష్టంగా ఒక గంట మాత్రమే, అది కూడా తల్లిదండ్రుల సమక్షంలో ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, మాట్లాడడం, కథలు చెప్పడం, ఆటలు ఆడించడం వంటి కార్యకలాపాలు చేయాలి. భోజన సమయం, ఆట సమయం, నిద్ర సమయాల్లో స్క్రీన్‌లను పూర్తిగా దూరంగా ఉంచాలి. ముఖ్యంగా తల్లిదండ్రులే మంచి అలవాట్లను పాటిస్తే, పిల్లలు వాటిని అనుసరిస్తారు. పిల్లల మాట అభివృద్ధిపై సందేహం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. పీడియాట్రిషన్, స్పీచ్ థెరపిస్ట్ సహాయం తీసుకుంటే సమస్యను ప్రారంభ దశలోనే నియంత్రించవచ్చు. అధిక స్క్రీన్ టైమ్ వల్ల పిల్లల్లో మాట ఆలస్యం ఒక పెరుగుతున్న సమస్యగా మారుతున్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకుంటే దీన్ని నివారించడం పూర్తిగా సాధ్యమేనని
నిపుణులు సూచిస్తున్నారు.

# డయాబెటిస్ ఉన్నవాళ్లు భేషుగ్గా ఈ పండ్లు తీసుకోవచ్చు గానీ



డయాబెటిస్‌తో బాధపడేవారు సాధారణంగా పండ్లకు దూరంగా ఉంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయనే ఉద్దేశంతో చాలామంది వాటి జోలికి వెళ్లను కూడా వెళ్లరు. ఈ అభిప్రాయం సరైంది కాదు. వాస్తవానికి.. కొన్ని పండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సరైన పండ్లను ఎంచుకోవడం, వాటి ప్రభావంపై అవగాహన ముఖ్యం. డయాబెటిస్ ఉన్నవాళ్లు మితంగా తీసుకోవాల్సిన అయిదు అద్భుత పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బెర్రీలు డయాబెటిస్ ను నియంత్రిస్తాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్‌బెర్రీలు, బ్లాక్‌కరెంట్స్ వంటి వాటిలలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. వీటిలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలం. టైప్ 1 డయాబెటిస్ నుండి రక్షణ కల్పిస్తాయి. ఒక కప్పు బెర్రీలలో 15–20 గ్రాముల కార్బోహైడ్రేట్లు లభిస్తాయి. బెర్రీలు టైప్ 1 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించగలవని, వాటిలోని పాలిఫెనాల్స్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించగలవని ఓ పరిశోధనలో వెల్లడైంది. ఆపిల్స్ కూడా అంతే. వీటిని కూడా డయాబెటిస్ ఉన్న వాళ్లు తమ రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు. యాపిల్ లో కూడా గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటమే కాకుండా, ఫైబర్‌కు గొప్ప వనరు. ఆపిల్స్ జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పెక్టిన్ అనే పోషకం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇవి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి, బరువు నిర్వహణకు తోడ్పడతాయి. వీటిని మితంగా తీసుకోవాలి. ఆశ్చర్యంగా అనిపించినా, డయాబెటిస్ రోగులు మామిడి పండ్ల రుచిని కూడా ఆస్వాదించవచ్చు. జార్జ్ మేసన్ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం ప్రకారం, యాపిల్ ప్రీడయాబెటిస్‌తో బాధపడుతున్న వయోజనులకు రక్షణ కల్పించగలదని గుర్తించారు. మామిడిలోని చక్కెరతో పాటు, ఫైబర్, ఇతర విటమిన్లు, పోషకాలు అదనపు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. 32 గ్రాముల చక్కెర కలిగిన మామిడి పండు, 11 గ్రాముల చక్కెర ఉన్న గ్రానోలా బార్ కంటే ఎక్కువ ప్రయోజనకరమైనది. కివీని కూడా డయాబెటిస్ ఫ్రెండ్లీ ఫ్రూట్ గా పరిగణిస్తారు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కివీలోని విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడతాయి. ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. పోర్షన్ కంట్రోల్ కీలకం. రోజుకు ఒకటి లేదా రెండు కివీలకు మాత్రమే పరిమితం అవ్వాలి. ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది.
అవకాడోలు కూడా డయాబెటిస్ ను నియంత్రించగలవు. ఇవి ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటాయి.

# ఇది మల్లెల వేళయనీ...

**వేసవిలో పకృతి ఇచ్చే పరిమళాలు అందమైన అమ్మాయి దరహాసాన్నీ స్వచ్ఛమైన మనసునీ మరుపురాని తీపిగుర్తుల్నీ మనసు పలికే మౌనరాగాలన్నీ తొలివలపు గిలిగింతల్నీ తలపించే సుందర సుకుమార కుసుమాలే మల్లెలు....**





**ఏలూరు, ఏప్రిల్ 26** చిరుగాలుల తాకిడికి అల్లంత దూరం నుంచి తేలి వచ్చే వాటి మధురమైన పరిమళం సోకగానే ముసలి వాళ్ళలో సైతం మది సన్నాయి గీతాన్ని ఆలపిస్తుంది. మోహనరాగాల్నిపలికిస్తుంది. మధురోహాలతో పులకిస్తుంది. వలపు వానల్ని కురిపిస్తుంది. ఇక పడుచు వారి గురించి ప్రత్యేకించి చెప్పేదేముంది
అదే.. మరుమల్లెల పరిమళాల గుబాలింపులోని గొప్పతనం! అందుకే
ఇది మల్లెల వేళయనీ...
మల్లెపందిర నీడలోన జాబిల్లి...
అని కొందర బావ కవులు కలాల నుంచి సాహితీ సౌరభాలు కురిపించి, గాయకుల గొంతుల్లో రాగాలు పలికిస్తే...మరికొందరు కవులు
మల్లియెల్లో మల్లీయెల్లో మరదల పిల్లో...
మల్లికా నవ మల్లికా...
మల్లెపూల మారాణి...
అంటూ మల్లెల సౌందర్యాన్ని ప్రేయసికి ఆపాదించి వాటి మీదున్న ప్రేమను చాటుకున్నారు..
వేసవి లో పకృతి వరం..
వేసవి వడగాల్పులను తెస్తుందని, ఉక్కపోత ఒంటికి చిరాకు పుట్టిస్తుందని బాధపడే వారందరి కోసం ఈ మల్లెలు వరంగా మారుతుంటాయి. మండు వేసవిలో మనసును మురిపించే సాధనాలు ఇవి. పగలంతా ఎండల్లో చెమటలతో నరకం చూసే వారు సాయంత్రం అయ్యేసరికి ఆ తెల్లని పూలను, మైమరిపించే వాటి పరిమళాలను ఆస్వాదించి స్వర్గం అంటే ఇదే కదా అనుకుంటారు. అంతటి మాయ చేసే మల్లెల గుబాలింపు మార్చి, ఏప్రిల్, మే,జూన్ నెలల్లో ఉంటాయి.

మల్లెల అమ్మకాల జోరు
ఈ మల్లెల సాగుకు, అమ్మకాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కడియం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాలు ప్రసిద్ధి. కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్ ద్వారా ప్రతి ఏటా ఈ మల్లెల అమ్మకాలు భారీ గానే ఉంటాయి. ఎందరికో ఉపాధినిస్తాయి. ఈ మార్కెట్ ద్వారా తెలుగు రాష్ట్రాలకు ఆర్డర్ పై మల్లెలను ఎగుమతి చేస్తుంటారు. పెళ్లిళ్ల సీజన్లో వీటిదే అగ్రస్థానం. జడలో ఓ మూరెడు మల్లెపూలు పెట్టుకుని మహిళలు చేసే సందడి అంతా ఇంతా కాదు. మొదట రాత్రికైతే మొత్తం ఈ మల్లెపూలు తోనే పడక గది అలంకరణ సాగుతుంది. ఇక బస్ స్టాపుల వద్ద ప్రయాణికులకు, వాహనదారులకు మల్లె పూల దండలు అమ్మడానికి పోటీ పడుతుంటారు. పూలకు ప్రసిద్ధి చెందిన కడియం మండలంలోని కడియపులంక నుంచి వేమగిరి జాతీయ రహదారికి ఇరువైపున ఈ పూలమ్మకాలు జోరుగా సాగుతాయి. వేసవి సెలవులకు చిన్నారులు ఈ మల్లెలు విక్రయిస్తూ డబ్బులు సంపాదన ఎలా ఉంటుందో అలవాటు చేసుకుంటారు. ప్రాథమిక బడిలో చదువుకునే ఈ బుడతలు పూల అమ్మకాలలో బేరసారాలు సాగించే తీరు ముచ్చట గొలుపిస్తుంది.

మల్లెల రకాలు చాలా ఉన్నాయి
మల్లెల్లో సుమారు 40 రకాలు ఉంటాయి. అయితే మన రాష్ట్రంలో అధికంగా పందిరి మల్లె, తుప్పమల్లె, జాజిమల్లి, కాగడా మల్లి, నిత్యమల్లి వంటి వాటిని విరివిగా సాగు చేస్తుంటారు. ఎంత పరిమళ భరతమైన మల్లెలకైన జీవితకాలం కొద్ది గంటలు కావడంతో రైతులకు ఒక్కొక్క సారి సేదపరిమళాలే మిగులుతాయి. మనసును మరులగొలుపే మల్లెలు కొందరికి ఆనందాన్ని మరికొందరికి ఆహ్లాదాన్ని కలిగించినా మొగ్గను మల్లిగా చేసే రైతులకు మాత్రం కొన్ని సందర్భాల్లో తీవ్ర నష్టాలు తెచ్చిపెడుతుంటాయి. కొద్దిసేపు గుపాలించి వాడిపోయే మల్లెలు కొన్ని సమయాల్లో సిరులపంట కురిపిస్తాయనే ఆశతో రైతులు వీటిని సాగు చేస్తుంటారు. ఒక్కోసారి కేజి రెండు నుంచి మూడు వేల రూపాయలు పలికే మల్లెలు ఒక్కసారిగా వందకు దిగువకు తగ్గిపోయి కోతకూలి రాని పరిస్థితి వస్తుంది. ఇంత భారీ వ్యత్యాసం ఏ పువ్వులకు ఉండదని చెప్పవచ్చు.

# పామిడి పంచాయతీ కార్యాలయంలో నిలువు దోపిడీ..

**దోచుకున్నోళ్ళకి దోచుకున్నంత..**

**పామిడి :** నెల నెల ప్రభుత్వం తనకు ఇచ్చే వేతనం తో తన ఆశ చావక , అడ్డదారిలో సొమ్ము చేసుకోవాలని దురాలోచనతో, ఏం చేసినా తనకు అనుకూలంగా ఉంటూ సపోర్ట్ చేసే పై అధికారుల అండదండలతో, అధికారుల అండదండలవల్ల తనను అడిగే వారు లేరనే మొండి ధైర్యంతో, గ్రామపంచాయతీలో తనదైన శైలిలో వసూళ్ల దందా నడుపుతూ కీచక పర్వం సృష్టిస్తున్నాడు ఓ కిలాడి శానిటరీమేస్త్రి. ఊట బావిలో తవ్వే కొద్ది నీరు ఊరుతున్నట్టు గ్రామపంచాయతీలో తవ్వే కొద్ది రోజుకో కథనం బయటపడుతూ ప్రతినిత్యం వార్తల్లో నిలుస్తోంది. పంచాయతీలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరికి వారే యమున విహారే అన్న చందంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఏదైనా సమస్య వస్తే ఒకరికి ఒకరు అన్నట్టు అందరూ కలిసి సమస్యను భూస్థాపితం చేసే ప్రయత్నంలో నిజాలను కూడా భూస్థాపితం చేస్తూ వారి పబ్బం గడుపుతూ వారి జేబులు నింపుకుంటూ పంచాయతీ



అభివృద్ధిని మాత్రం గాలికి వదిలేస్తూ ప్రజాభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారు. పామిడి గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ ఇళ్ల నిర్మాణం జరుగుతున్న ఈ సానిటరీ మేస్త్రి మొదట కన్నేసి ఎవరి అనుమతులతో గృహ నిర్మాణం చేస్తున్నారని బెదిరించడంతో ప్రారంభించి వారిని ఆఫీస్ దగ్గరికి రావాలంటూ పిలిపించి ఆఫీసులో తన ప్రత్యేక గదిలోకి తీసుకెళ్లి ఆఫీసులో లోపలికి వెళితే ఒక రేటు తన గదిలోకి వస్తే ఒకరేటు అంటూ రేటు ఫిక్స్ చేసుకొని, తనకు నచ్చినంత వసూలు చేస్తూ ప్రజలను పీడిస్తున్నారు. అంతా తెలిసిన అధికారులు వంత పాడుతున్నారు అంటే ఇందులో వారి భాగం ఎంత అనే విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. అధికారుల అండదండలు చూసుకొని రెచ్చిపోతున్నాడు అని గ్రామస్తులు సర్వత్ర విమర్శలు కురిపిస్తున్నారు. ఒకవేళ అదే నిజమైతే ఇందులో ఏ ఏ అధికారులు ఎంత మేరకు వసూలు చేస్తూ ప్రజలను పీడిస్తున్నారో వీరి ద్వారా ఇంకెంత మంది ప్రజలు నష్టపోవలసిన పరిస్థితి ఉందో అని గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని గాడి తప్పిన గ్రామపంచాయతీ అధికార యంత్రాంగాన్ని చక్కదిద్ది పామిడి గ్రామ ప్రజలకు ఉపకారం చేయాలని కోరుతున్నారు

# కురుబల ఐక్యతే రాజకీయ భవిష్యత్‌కు బలమైన పునాది

**యువ నాయకుడు ముత్తుకూరు మహేష్ పిలుపు**

**కర్నూలు ఏప్రిల్ 26:** తిరుపతి జిల్లాలో జరిగిన కురబ, కురమ, కురవ రాష్ట్ర స్థాయి నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల ఏర్పాటుపై కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు ఆస్పరి మండలం ముత్తుకూరు గ్రామ నివాసి మహేష్ తన ఉత్సాహభరితమైన ప్రసంగంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కురుబలు రాజకీయంగా ఎదగాలంటే ఐక్యతతో ముందుకు సాగాలని, విద్యా రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని స్పష్టం చేశారు. మనమంతా ఒకే తాటిపై ఉంటేనే రాజకీయ పార్టీలు మన





సామర్థ్యాన్ని గుర్తించి అవకాశాలు కల్పిస్తాయి అని మహేష్ ఉద్ఘాటించారు. ఆయన మాటలు సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. యువతలో చైతన్యం రగిలిస్తూ, సమాజ అభివృద్ధి దిశగా స్పష్టమైన దారిని చూపుతున్న మహేష్ ప్రసంగం భవిష్యత్తులో కురుబ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# శాంతినగర్ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు మరమ్మతులు: ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చొరవ

**గూడూరు :** నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని శాంతినగర్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు అధ్వానంగా ఉందంటూ సోషల్ మీడియా ద్వారా తెలియజేయడంతో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తక్షణమే స్పందించారు. ప్రజల ఇబ్బందులను గమనించిన ఆయన, వెంటనే ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి రూ. 3.30 లక్షల నిధులను మంజూరు చేయించి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ రిపేరు పనులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అలాగే ఇక్కడి డ్రైనేజీ సమస్యపై రైల్వే అధికారులతో మాట్లాడి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, గురవయ్య, రహీం, మస్తాన్ నాయుడు, శ్రీదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.





## ఏలూరు జిల్లాలో కొనసాగుతున్న డీజిల్ కొరత అనే అంశం కేవలం కల్పితమైందని డీజిల్ కు ఎటువంటి కొరత లేదు--జాయింట్ కలెక్టర్.



**ఏలూరు, ఏప్రిల్ 26.** ఒకసారిగా వాహనదారులు పెట్రోల్ బంకులకు చేరుకుని డీజిల్ కొట్టించుకోవడం వల్లే పెట్రోల్ బంకుల్లో డీజిల్ డ్రై ఔట్లు కొనసాగుతున్నాయని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు వల్లే ఇలా జరుగుతుందని ఇటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని కూడా ఆయన హెచ్చరించారు ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్ష జరిపి దాదాపు 65 బంకుల్లో పెట్రోల్ డీజిల్ నిలవాలని తిరిగి పునరుద్ధరిస్తున్నామని ఆయన తెలిపారు.

## లింగపాలెం లో శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా చలివేంద్రం ప్రారంభించారు.




**లింగపాలెం**
:లింగపాలెం. మండల కేంద్రమైన లింగపాలెం లో శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా లింగపాలెం మండలం ఆర్యవైశ్య సంఘం వారు చలివేంద్రం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎండలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు ఆర్యవైశ్య సంఘం వారు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాష





**రామ సముద్రం** రామసముద్రం మండలం, ఎలావానెల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు వైసిపి మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాష విచ్చేసి మండల వైసీపీ నాయకులతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి కులశేఖర్ బట్టర్ అర్చక బృందం ప్రత్యేక పూజలు,అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కేశవరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ్, దర్శన్ గౌడ్, రాధారెడ్డి, డాక్టర్ ప్రకాష్, వాల్మీకి సంఘం నియోజకవర్గ నాయకులు దొడ్డిపల్లి ఆనంద్,ఎస్సీ నాయకులు క్రిష్ణప్ప, కొమ్ము నారాయణస్వామి, శివ, ఉమాశంకర్ రెడ్డి, నాగరాజ, కత్తి వాలెప్ప,గంగప్ప, వెంకటరమణ,లక్ష్మీపతి,కేశవ, బసప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటి నిధులతో తంబళ్లపల్లె అభివృద్ధి పనులు




**తంబళ్లపల్లె ఏప్రిల్ 26;** తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రంలో కూటమి ప్రభుత్వం సహకారంతో కోటి నిధులతో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్లు టిడిపి నాయకులు నర్సింహులు, రషీద్ భాషా, ఐసుల కిట్ట లు తెలిపారు. తంబళ్లపల్లి ఆర్టీసీ బస్టాండ్, కోర్ట్, సాలెవీధి, శ్రీనివాసకాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువ పనులు ముమ్మరంగా జరిగి పూర్తి కావస్తున్నట్లు కాంట్రాక్టర్లు రవీందర్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి లు తెలిపారు. దశాబ్దాలుగా ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ రోడ్డు ఇరుకుగా ఉండగా జిల్లా కలెక్టర్ సందర్శించి రోడ్డు వెడల్పుకు ఆదేశించగా నేడు అయిదున్నర మీటర్ల వెడల్పుతో విశాలంగా సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణంతో స్థానిక అధికారులు, ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని హర్షిస్తున్నారు.

## తంబళ్లపల్లె క్రాస్ రోడ్ లో అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ఏఈ సురేంద్ర.



**తంబళ్లపల్లె ఏప్రిల్ 26** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రం క్రాస్ రోడ్ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య కారణంగా విద్యుత్ శాఖ ఏడి గోవిందరెడ్డి ఆదేశాల మేరకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ ఎఈ సురేంద్ర తెలిపారు. క్రాస్ రోడ్ లో చేనేత కార్మికులు అధికంగా ఉండి విద్యుత్ అవసరాలు పెరగడంతో ఆదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం వరకు క్రాస్ రోడ్ లో అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుకు దిమ్మె నిర్మాణం, పలుచోట్ల విద్యుత్తు లైన్ల మరమ్మతులు పూర్తి చేశారు. అనంతరం తంబళ్లపల్లె, కోసువారిపల్లె విద్యుత్ సబ్స్టేషన్ లను తనిఖీ చేసి అక్కడ విద్యుత్ సరఫరా, సమస్యలపై ఆరా తీసి పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్ శంకర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## జలధార కార్యక్రమంలో చిన్నేరు ప్రక్షాళన చేయండి



**తంబళ్లపల్లె ఏప్రిల్ 26 ;** తంబళ్లపల్లె మండలం వరసతోపు సచివాలయం ఎదురుగా ఉన్న చిన్నేరు వాగు కంపచెట్లు, జమ్ము, గుర్రపు డెక్క తో పూర్తిగా నిండిపోయింది. భారీ వర్షాలు వచ్చిన సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి బ్రిడ్జి కింద నీరు ప్రవహించక వాహనాలు, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ చిన్నేరు వాగు పరస తోపు పంచాయతీ కురువపల్లి నుండి ఏటిగడ్డ పల్లి చెక్ డాం వరకు విస్తరించి ఉంది. ఈ వాగు లోని కంపచెట్లు, జమ్ము , గుర్రపు డెక్క తొలగించి ప్రక్షాళన చేస్తే నిత్యం నీటి ప్రవాహం ప్రవహించి మూగజీవాలకు తాగునీరు తోపాటు భూగర్భ జలాలు పెరిగి దశాబ్దాల కల నెరవేరినట్లే. ఇప్పటికైనా ఉపాధి హామీ అధికారులు దృష్టి సారించి చిన్నేటి వాగు జంగిల్ క్లీనింగ్ చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

## మన్నే రాజు చైర్మన్ ఫిషరీస్ మేడ్చల్




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 26** సూరారం 293 డివిజన్ శివాలయ నగర్ పరిధిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మన్నే రాజు చైర్మన్ ఫిషరీస్ మేడ్చల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీషులు ఎల్లపుడు ఉండాలని రాబోయే రోజుల్లో కూడా ప్రతి సంవత్సరం ఇలాగే అందరూ కలిసి మెలిసి జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయా కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో జిల్లా జట్టుకు మూడో స్థానం

**వనపర్తి, ఏప్రిల్ 26, :** హనుమకొండ లోని జేఎన్ఎస్ స్టేడియంలో 24 వ తేదీ నుంచి 26 వ తేదీ వరకు మూడు రోజులు పాటు నిర్వహించిన ఎనిమిదవ తెలంగాణ హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్ జూనియర్ బాయ్స్ -- 2026 పోటీల లో వనపర్తి జిల్లా జట్టు విశేష ప్రతిభ కనబరిచి మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ టోర్నమెంట్‌లో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన జట్లతో పోటీ పడుతూ వనపర్తి క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతల జాబితాలో మూడవ స్థానంలో నిలిచారు. జట్టులో యశ్వర్ధన్, హర్షవర్ధన్,సాయి చరణ్, జీవన్, గౌతమ్, రోహిత్, పృధ్విరాజ్, లోకేష్ నాయుడు, పృథ్వీరాజ్, తరుణ్, శరత్, శివశంకర్, దీక్షిత్ లు టీంలో క్రీడాకారులుగా పాల్గొనగా, సుధీర్, ఉమాశంకర్ లు జట్టుకు కోచ్ గా సేవలందించారు. వీరి మార్గదర్శకత్వంలో జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. జట్టు విజయం పట్ల జిల్లా క్రీడాకారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, హర్షం వ్యక్తం చేశారు.




# బావిలో ఈతకు వెళ్లి బాలుడు మృతి



**జగిత్యాల, ఏప్రిల్ 26:** వివాహ వేడుకకు వెళ్లిన ఓ బాలుడు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. వెల్గటూర్ మండలం బీర్సాని గ్రామానికి చెందిన కాంపెల్లి రితేష్ (13) ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందాడు. ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి లోత్తునూరులో జరిగిన వివాహ వేడుకకు వెల్లిన రితేష్, అనంతరం సమీపంలోని బావిలో ఈతకు వెళ్లాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోవడంతో మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**జగిత్యాల, ఏప్రిల్ 26** జగిత్యాల పట్టణంలోని శారదా విద్యా నిలయం పాఠశాలలో 1999--2000 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఆనందోత్సవాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకాలంనాటి సహపాఠులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు పునుగోటి నీరజాకుమారి రంగారావు పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలో పొందిన అనుభవాలను పంచుకుంటూ, గురువుల మార్గదర్శకత తమ జీవితాల్లో ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. దాదాపు 24 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహిస్తూ పరస్పర సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. అలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ సహ విద్యార్థులకు తమవంతు సహకారం అందించాలని పూర్వ విద్యార్థులు సంకల్పించారు. ఈ సమ్మేళనం స్నేహబంధాలను మరింత బలపరిచే వేదికగా నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.




# ఏడుపాయల జాతరలో చిన్నారి వెండి కడియాలు అపహరించేందుకు యత్నించిన వ్యక్తి పట్టివేత



**మెదక్ ఏప్రిల్ 26,** ఆదివారం ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో, ప్రతి ఆదివారం ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూ ఆర్ టి) సిబ్బందితో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడుతోంది. ఈ క్రమంలో ఓ తల్లి షాపులో కొనుగోళ్లు చేస్తున్న సమయంలో, ఆమెతో ఉన్న చిన్నారిని ఓ దుండగుడు ప్రక్కకు తీసుకెళ్లి, చిన్నారి కాళ్లలో ఉన్న వెండి కడియాలను అపహరించి తన లోదుస్తుల్లో దాచుకున్నాడు. విధుల్లో అప్రమత్తంగా ఉన్న క్యూ ఆర్ టి సిబ్బంది ఈ ఘటనను గమనించి, వెంటనే అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రారంభంలో తనకు ఏమీ తెలియదని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, పోలీసులు అతనిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, చిన్నారి వద్ద నుంచి అపహరించిన రెండు వెండి కడియాలు అతని వద్ద లభించాయి. పోలీసులు వెంటనే ఆ వెండి కడియాలను చిన్నారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన భక్తులు, పోలీస్ సిబ్బంది చూపిన అప్రమత్తత, సమయస్ఫూర్తిని అభినందించారు.

అనంతరం నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పాపన్నపేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# బానిస బతుకుల నుండి విముక్తి చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్

## ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ గన్నోరాలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**నిర్మల్ ఏప్రిల్ 26,:** నిర్మల్ జిల్లా ముదురు మండలం గన్నోరా గ్రామంలో ఆదివారం ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా గ్రామం నుండి బౌద్ధ ఉపాసక ఉపాసికలు అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగింపుగా శోభయాత్ర చేపట్టి బస్టాండ్ సమీపాన గ్రామ సర్పంచ్ రాజు నీలి జెండా ఆవిష్కరించగా పంచరంగి జెండాను ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ ఆవిష్కరించారు. అనంతరం బుధవందన ధర్మవందన సంఘం త్రిశరణ పంచశీల సామూహికంగా తీసుకున్నారు. ఈ సందర్భంగా ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ తో పాటు గ్రామనికి చెందిన ఎస్సై దాస సుధాకర్ మాట్లాడుతూ... గతంలో అంబేద్కర్ చదువు నుండి ఎన్నో అవమానాలు పొంది ఎందరో పాడిత పీడిత దళిత వర్గాలను బానిస బతుకుల నుండి విముక్తి చేశారు. ఆ కాలంలో అంబేద్కర్ కు కనీసం చదువుకోవాలంటే బడిలో గుడిలో రానివ్వకుండా కొందరు మనువాదులు అంబేద్కర్ ను అడ్డుకున్నారు. ప్రపంచ మేధావి ప్రపంచంలోని అతిపెద్ద రాజ్యాంగం రాసినటువంటి మహాయోధుడు మొత్తం 34 డిగ్రీలు పీజీ చేసిన వ్యక్తి మనదేశంలో ఏకైక ప్రజ్ఞశీల జ్ఞానవంతులు అంబేద్కర్ గతంలో కూలీలకు 12 గంటలు పైన పని భారం ఉండగా లేబర్ యాక్ట్ కింద ఎనిమిది గంటల పని తో పాటు మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ తో పాటు స్వేచ్ఛ సౌభ్రాత్వం ఓటు హక్కు కల్పించారు. ముఖ్యంగా యువత బైక్ల పైన తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసై రోడ్డు ప్రమాదంలో గురవుతున్నారని వారికి ఆలన పాలన చిన్నప్పటినుండి చూసుకొన్న తల్లిదండ్రులే బాధ్యులని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు ఎస్సై బిట్ల పెర్సిస్ ను పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో, గ్రామ సర్పంచ్ రాజు, ఉపర సూపర్ సర్పంచ్ పెంటన్న, అష్టా దిగంబర్, రాజేశ్వర్, అడ్వకేట్ శంకర్, పాత్రికేయులు గౌతం, ప్రముఖ జానపద గాయని లక్ష్మి, మనోహర్ దళిత సంఘ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





# కొనుగోలు కేంద్రాల్లోని మద్దతు ధర

**- చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం**
**- రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర, ఏప్రిల్ 26, :** గంగాధర మండలంలోని హిమ్మత్ నగర్, రంగారావు పల్లి, ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్, గంగాధర బూరుగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల సూచించారు. గంగాధర మండలంలోని హిమ్మత్ నగర్, రంగారావుపల్లి, ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్, గంగాధర బూరుగుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కేంద్రాలకు తీసుకువచ్చిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళనకు గురికా వద్దని పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి రజిత,ఎంపీడీవో రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సింగల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్ల బీర్ల ఆనందం, దాసరి శంకరయ్య, రెండ్ల శ్రీనివాస్,కదారి రేణుక కనకయ్య, వేముల భాస్కర్, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య, కర్ర బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు

## ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

**పెబ్బేరు,ఏప్రిల్ 26 :** పేదల ఆత్మగౌరవానికి ప్రతీకలైన ఇందిరమ్మ ఇళ్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 7,వ వార్డులోని వడ్ల నారాయణ చారి, వడ్ల నాగమ్మ, 8వ వార్డులోని శీలం బిసన్న, శీలం వెంకటేశ్వరమ్మ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.?ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో మగ్గుతున్న తమకు, నేడు సొంత ఇంటి యజమానులను చేసిన ప్రభుత్వానికి, సహకరించిన చైర్మన్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం చైర్మన్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం స్వీకరించి, వారితో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్ సాగర్, మాజి సర్పంచ్ సురేందర్ గౌడ్,డైరెక్టర్లు రామన్ గౌడు, మోతే రాముడు, బుర్రమోని రాములు యాదవ్, రణధీర్ రెడ్డి, రంగం నరసింహ,గోల వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.





# రంగాపురం గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ గృహప్రవేశాలు

**పెబ్బేరు, ఏప్రిల్26 :** పేదల ఆత్మగౌరవానికి ప్రతీకలైన ఇందిరమ్మ ఇళ్లు వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతాయని పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు.రంగాపురం గ్రామంలో మాల జానకమ్మ, తెలుగు కటికల శివమ్మ భర్త ఎల్లస్వామి,నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలకు వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు.ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో మగ్గుతున్న తమకు, నేడు సొంత ఇంటి యజమానులను చేసిన ప్రభుత్వానికి, సహకరించిన రంగాపురం కాంగ్రెస్ ముఖ్య నాయకులు బి.రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి, వారితో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కావలి బాలస్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి దాది రాముడు, నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి,ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,వార్డు సభ్యులు కటికల ఎల్లస్వామి, రాముడు,నాయకులు దారపోగు వెంకటేష్,గొల్ల వెంకటయ్య, శేఖర్,పిట్ట నాగేంద్రం,బెరికి లక్ష్మయ్య, పెద్దింటి సంజీవ్ కుమార్, బాపన్ పల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా వాసవి మాత జయంతి వేడుకలు

**పెబ్బేరు, ఏప్రిల్ 26 :** ఆర్యవైశ్యుల ఇలవేల్పు, ఆరాధ్య కుల దేవత అయిన శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు పెబ్బేరు పట్టణంలోని వాసవిమాత ఆలయంలో అట్టహాసంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆలయ అర్చకులు కిట్టు స్వామి అమ్మవారికి పంచామృతా భిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు, మహా మంగళహారతి నీరాజనం ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, పెద్దలు, యువతీ యువకులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మహిళలు అమ్మవారిని విశేషంగా అలంకరించారు. వాసవిమాత పారాయణం చేసి మంగళహారతి ఇచ్చారు. తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం కనకాంబరం పూలతో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పల్లకీసేవ, మంగళహారతి నీరాజనంతో ఆలయ ప్రాంగణం అంతా వాసవి కనయక పరమేశ్వరి నామస్మరణతో మారుమ్రోగింది.









## ఔటా.. నాటౌటా..? అభిషేక్ శర్మ క్యాచ్‌పై పెను వివాదం

సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. బ్లెస్సింగ్ ముజారబానీ వేసిన షార్ట్ పిచ్ బంతిని అభిషేక్ శర్మ భారీ షాట్ ఆడాడు. డీప్ స్క్వేర్ లెగ్ దిశగా వెళ్తున్న ఆ బంతిని వరుణ్ చక్రవర్తి ముందుకు డైవ్ చేస్తూ అద్భుతంగా అందుకున్నాడు. అయితే బంతి నేలకు తగిలినట్లు అనుమానం రావడంతో ఫీల్డ్ అంపైర్లు నిర్ణయాన్ని థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతి నేలను తాకి పైకి లేచినట్లు కనిపిస్తు న్నప్పటికీ, అంపైర్ మాత్రం అది క్లీన్ క్యాచ్ అని భావించి అవుట్‌గా ప్రకటించాడు. బ్యాటర్‌కు దక్కని వెసులు బాటు. సాధారణంగా క్రికెట్ నిబంధనల ప్రకారం, ఏదైనా నిర్ణయం విషయంలో సందేహం ఉంటే దాని ప్రయోజనం బ్యాటర్‌కే దక్కాలి. కానీ ఇక్కడపరుగులు చేసి అర్ధశతకానికి చేరువైన అభిషేక్, తీవ్ర అసంతృప్తితో మైదానాన్ని వీడాల్సి వచ్చింది. వరుణ్ చక్రవర్తి అంతకుముందు ఓవర్‌లో 25 పరుగులు సమర్పించుకున్నప్పట కీ, ఈ క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. హైదరాబాద్‌కు మెరుపు ఆరంభం..టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చారు. ఈ ఇద్దరూ కలిసి కేవలం 34 బంతుల్లోనే 82 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సీజన్‌లోనే పవర్‌ప్లేలో అత్యధిక స్కోరు నమోదు చేసి సన్ రైజర్స్ రికార్డు సృష్టించింది. ట్రావిస్ హెడ్ 21 బంతుల్లో 46 పరుగులు చేసి అవుట్ కాగా, ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ ఇషాన్ కిషన్ కూడా వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ ముజారబానీ ఒకే ఓవర్‌లో కిషన్, అభిషేక్ ఇద్దరినీ అవుట్ చేసి కోల్‌కతాను రేసులోకి తెచ్చాడు. అభిషేక్ శర్మ అవుట్ కాకపోయి ఉంటే సన్‌రైజర్స్ స్కోరు మరింత భారీగా ఉండేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సాంకేతికత అందుబాటులో ఉన్నా ఇలాంటి తప్పుడు నిర్ణయాలు రావడం ఆటపై ప్రభావం చూపుతాయని నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో మండిపడుతున్నారు. ఈ వివాదాస్పద నిర్ణయం మ్యాచ్ ఫలితంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.


# కొత్త చరిత్ర సృష్టించిన ముఖేష్ అంబానీ! తొలి భారతీయ కంపెనీగా రిలయన్స్




భారత కార్పొరేట్ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని రాసుకుంటూ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2026 ఆర్థిక సంవత్సరంలో రూ.95,610 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసి, వార్షిక లాభాల్లో 10 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన తొలి భారతీయ కంపెనీగా నిలిచింది. ముఖేష్ అంబానీ నేతృత్వంలోని ఈ సంస్థ, గత ఏడాది రూ.80,787 కోట్ల లాభంతో పోలిస్తే 18 శాతం వృద్ధిని నమోదు చేసింది.అయితే నాలుగో త్రైమాసికం (ృ4భీ26)లో కొంత మందగమన సంకేతాలు కనిపించాయి. గత ఏడాది ఇదే కాలంలో రూ.19,407 కోట్లుగా ఉన్న లాభం, ఈసారి 12.6 శాతం తగ్గి రూ.16,971 కోట్లకు చేరింది. ముఖ్యంగా ఆయిల్-టు-కెమికల్స్ విభాగంలో బలహీనత, పెరుగుతున్న ఖర్చులు ఈ తగ్గుదలకు కారణమయ్యాయి. అయినప్పటికీ జియో ప్లాట్‌ఫామ్స్, రిలయన్స్ రీటేల్ వంటి వినియోగదారుల వ్యాపారాలు వేగంగా అభివృద్ధి చెందుతూ కంపెనీకి బలాన్నిస్తున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ రిటైల్ దేశవ్యాప్తంగా 20,000 స్టోర్ల మైలురాయిని దాటడం గమనార్హం.నాలుగో త్రైమాసికంలో కంపెనీ స్థూల ఆదాయం 12.9 శాతం పెరిగి రూ.3,25,290 కోట్లకు చేరుకోగా, మొత్తం భీ26లో ఆదాయం 9.8 శాతం వృద్ధితో రూ.11,75,919 కోట్ల రికార్డు స్థాయిని అందుకుంది. జుదీ×ుణాూ కూడా 13.4 శాతం పెరిగి రూ.2,07,911 కోట్లకు చేరింది. స్టాక్ మార్కెట్ పరంగా చూస్తే, 2026లో ఇప్పటివరకు కంపెనీ షేర్ ధర దాదాపు 15 శాతం పడిపోయినా, మార్కెట్ క్యాప్ రూ.18 లక్షల కోట్లకు పైగా ఉండి, దేశంలో అత్యంత విలువైన కంపెనీగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇతర ప్రధాన కంపెనీలతో పోలిస్తే ఎణఖీజ బ్యాంక్ రూ.76,026 కోట్ల లాభంతో రెండో స్థానంలో ఉండగా, ూదీ× సుమారు రూ.83,746 కోట్ల లాభాన్ని నమోదు చేసే అవకాశముంది. ఐటీ దిగ్గజం టీసీఎస్ రూ.49,454 కోట్ల లాభంతో వెనుకబడి ఉంది. మొత్తంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ తన బలమైన వ్యాపార విస్తరణతో ఇతర భారతీయ కంపెనీలను గణనీయంగా అధిగమించి, లాభాల్లో కొత్త రికార్డును నెలకొల్పింది.

# తండ్రి మాటతో రూటు మార్చిన కావ్యపాప బ్రహ్మాస్త్రం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్(×ూూ 2026)లో భాగంగా గురువారం కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య ఉత్కంఠభరిత పోరు మొదలైంది. ఈ మ్యాచ్ ద్వారా మధ్యప్రదేశ్‌కు చెందిన 23 ఏళ్ల శివాంగ్ కుమార్ ప్రతిష్టాత్మకమైన ఐపీఎల్ బరిలోకి దిగాడు. గత వేలంలో సన్‌రైజర్స్ యాజమాన్యం ఈ యువ ఆల్ రౌండర్‌ను అతని కనీస ధర రూ. 30 లక్షలకు సొంతం చేసుకుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన శివాంగ్, ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నాడు.



అత్యల్ప మ్యాచ్‌ల్లోనే అద్భుత ప్రతిభ..శివాంగ్ కుమార్ కెరీర్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఇప్పటివరకు దేశవాళీ క్రికెట్‌లో కేవలం ఏడు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఇందులో నాలుగు టీ20లు, మూడు లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఉన్నాయి. తక్కువ అవకాశాలు వచ్చినప్పటికీ, తనేంటో నిరూపించుకోవడంలో శివాంగ్ సఫలమయ్యాడు. ఈ ఏడాది జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటక వంటి బలమైన జట్టుపై 45 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బీహార్‌పై 25 పరుగులకే 3 వికెట్లు తీసి తన బౌలింగ్ పదును చూపించాడు.బ్యాటింగ్‌లోనూ సత్తా..శివాంగ్ కేవలం బౌలర్ మాత్రమే కాదు, అవసరమైనప్పుడు బ్యాట్‌తోనూ రాణించగల సత్తా ఉన్న ఆటగాడు. 2025-26 విజయ్ హజారే ట్రోఫీలో జార్ఖండ్ జట్టుపై కేవలం 69 బంతుల్లోనే 67 పరుగులు చేసి తనలోని బ్యాటింగ్ నైపుణ్యాన్ని బయటపెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వంటి జట్టులో ఇలాంటి యువ ఆల్ రౌండర్ ఉండటం జట్టు సమతూకానికి ఎంతో కీలకం కానుంది. లోయర్ ఆర్డర్‌లో వేగంగా పరుగులు సాధించడంలో శివాంగ్ కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. తండ్రి సలహాతో మారిన కెరీర్..మధ్యప్రదేశ్‌లోని రేవా ప్రాంతానికి చెందిన శివాంగ్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. రైల్వే శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న తన తండ్రి పర్యవేక్షణలోనే శివాంగ్ క్రికెట్ పాఠాలు నేర్చుకున్నాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, శివాంగ్ మొదట కుడిచేతి వాటం బౌలర్‌గా కెరీర్ ప్రారంభించాడు. అయితే, తన తండ్రి ఇచ్చిన సలహా మేరకు ఎడమచేతి వాటం రిస్ట్ స్పిన్నర్‌గా మారాడు. నేడు అదే శైలి అతనికి ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై అవకాశం కల్పించింది. ఒక లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ లభించడం ఏ జట్టుకైనా అదనపు బలమే. మరి ఈ సీజన్‌లో శివాంగ్ తన స్పిన్ మాయాజాలంతో ఎన్ని వికెట్లు తీస్తాడో వేచి చూడాలి.

## పాతదా? కొత్తదా? ఏ పన్ను విధానం ఉద్యోగులకు లాభం?




2026-27 కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంతో జీతభత్యాలు పొందే లక్షలాది మంది మరోసారి ఒక కీలక నిర్ణయం ముందు నిలిచారు. పాత పన్ను విధానాన్ని ఎంచుకోవాలా? లేక కొత్త పన్ను విధానాన్ని తీసుకోవాలా? తక్కువ రేట్లు, సరళమైన నిర్మాణంతో కొత్త విధానం ఆకర్షణీయంగా కనిపిస్తుండగా, మినహాయింపుల ప్రయోజనాలతో పాత విధానం ఇంకా పోటీగా నిలుస్తోంది. కొత్త పన్ను విధానం గత కొన్నేళ్లుగా వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. ముఖ్యంగా రూ.12 లక్షల వరకు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయంపై పన్ను మినహాయింపు ఉండడం, అదనంగా జీతభత్యాల వారికి రూ.75,000 ప్రామాణిక తగ్గింపు లభించడం దీనికి ప్రధాన కారణాలు. ఈ కలయికతో రతీసుకోవాలా? తక్కువ రేట్లు, సరళమైన నిర్మాణంతో కొత్త విధానం ూ.12.75 లక్షల వరకు జీతాలపై పన్ను భారం పూర్తిగా సున్నాకి చేరే అవకాశం ఉంది.
అలాగే భోజన వోచర్లు, కంపెనీ కారు ప్రయోజనాలు, రూ.15,000 వరకు బహుమతులు, ఛీూలో యజమాని వాటాలు వంటి ప్రయోజనాలు కూడా ఇందులో చేర్చారు. గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, కుటుంబ పెన్షన్‌లకు కూడా నిర్దిష్ట పరిమితుల వరకు మినహాయింపులు ఉన్నాయి. అయితే పాత పన్ను విధానం ఇంకా చాలామందికి ప్రయోజనకరంగా ఉంది. రూ.5 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు, రూ.50,000 ప్రామాణిక తగ్గింపు అందుబాటులో ఉండగా, ముఖ్యంగా విభిన్న మినహాయింపులు దీనిని ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. హెచ్‌ఆర్‌ఏ (ఎ=ూ), గృహ రుణ వడ్డీపై రూ.2 లక్షల వరకు తగ్గింపు, సెక్షన్ 80జ కింద రూ.1.5 లక్షల పెట్టుబడులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు, విద్యా రుణ వడ్డీ, విరాళాలపై మినహాయింపులు వంటి ప్రయోజనాలు పాత విధానంలో అందుబాటులో ఉన్నాయి. ఇటీవల పిల్లల విద్య, హాస్టల్ ఖర్చులపై కూడా మెరుగైన తగ్గింపులు జోడించారు.
పన్ను నిపుణులు సూచిస్తున్నదేమిటంటే, ఏ విధానాన్ని ఎంచుకునే ముందు రెండు విధానాల కింద మీ పన్ను బాధ్యతను లెక్కించి పోల్చుకోవడం అవసరం. ఎక్కువగా పెట్టుబడులు పెట్టని వారు లేదా మినహాయింపులను పూర్తిగా వినియోగించుకోలేని వారు కొత్త విధానాన్ని ఎంచుకుంటే ప్రయోజనం ఉంటుంది. అయితే అన్ని తగ్గింపులను సద్వినియోగం చేసుకునే వారు పాత విధానంలో ఎక్కువ ఆదా పొందే అవకాశం ఉంది. మొత్తంగా సరైన ఎంపిక వ్యక్తిగత ఆదాయం, ఖర్చులు, పెట్టుబడులపై ఆధారపడి ఉంటుంది. తొందరపాటు నిర్ణయం కాకుండా, లెక్కలు వేసుకుని తీసుకున్న నిర్ణయమే మీకు నిజమైన ఆదాను అందిస్తుంది.

## అసలే డేంజరస్ టీం.. ఎంట్రీ ఇచ్చిన మరో తోపు ప్లేయర్.



ఐపీఎల్ 2026 సీజన్ ఎనిమిదో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ జట్టు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఇప్పటికే ఢిల్లీ చేరుకుని జట్టు శిబిరంలో చేరినట్లు సమాచారం. గత మ్యాచ్‌లో కోల్‌కతాపై ముంబై గెలిచినప్పటికీ, బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా మినహా మిగిలిన బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఈ నేపథ్యంలో శాంట్నర్ రాక హార్దిక్ పాండ్యా సేనకు కొండంత అండగా మారనుంది.అల్లా మహమ్మద్ గజన్‌ఫర్ స్థానంలో మార్పు..?
కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ మిస్టరీ స్పిన్నర్ అల్లా మహమ్మద్ గజన్‌ఫర్ తీవ్రంగా నిరాశపరిచారు. తన నాలుగు ఓవర్ల కోటాలో ఒక్క వికెట్ కూడా తీయకుండా ఏకంగా 51 పరుగులు ఇచ్చాడు. దీంతో ఢిల్లీతో జరిగే మ్యాచ్‌లో గజన్‌ఫర్ స్థానంలో శాంట్నర్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. శాంట్నర్ జట్టులోకి వస్తే స్పిన్ విభాగం పటిష్టమవ్వడమే కాకుండా, బ్యాటింగ్ లోనూ లోయర్ ఆర్డర్‌లో జట్టుకు లోతు పెరుగుతుంది.అద్భుతమైన ఫామ్‌లో కివీస్ కెప్టెన్..మిచెల్ శాంట్నర్ ప్రస్తుత ఫామ్ ముంబై జట్టుకు ప్రధాన బలం. టీ20 క్రికెట్‌లో పొదుపుగా బౌలింగ్ చేయడంలో ఆయన దిట్ట. 2020 నుంచి ఇప్పటివరకు ప్రతి ఏటా ఆయన ఎకానమీ రేటు ఎనిమిది కంటే తక్కువగా ఉండటం విశేషం. 138 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ల్లో 142 వికెట్లు తీసిన అనుభవం ఆయనకు ఉంది. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో కూడా శాంట్నర్ కేవలం 6.57 ఎకానమీతో అద్భుతంగా బౌలింగ్ చేశారు.
ముంబై జట్టులో శాంట్నర్ ప్రస్థానం..
గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన శాంట్నర్, అక్కడ తక్కువ అవకాశాలు పొందే వారు. అయితే ఐపీఎల్ 2025 వేలంలో ముంబై ఇండియన్స్ ఆయనను 2 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. 2025 సీజన్‌లో ముంబై తరఫున 13 మ్యాచ్‌లు ఆడిన ఆయన 10 వికెట్లు తీసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 34 ఏళ్ల ఉన్న శాంట్నర్, తన అనుభవంతో ఢిల్లీ పిచ్‌పై ముంబైకి విజయాన్ని అందిస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. మరో విదేశీ ఆట గాడు జాక్స్ త్వరలోనే జట్టుతో చేరాల్సి ఉంది.

# ఇంటర్నెట్ సేవల్లో కొత్త శకం.. ఆ రాష్ట్ర ప్రభుత్వంతో స్పేస్ ఎక్స్ ఒప్పందం!




ఇండియాలో డిజిటల్ అంతరాన్ని తగ్గించే దిశగా ఒక కీలక పరిణామంగా, స్పేస్ ఎక్స్ కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ విభాగం స్టార్‌లింక్, మేఘాలయ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని కొండలు, లోయలు వంటి భౌగోళికంగా క్లిష్ట ప్రాంతాల్లో శాటిలైట్ ఆధారిత హైస్పీడ్ ఇంటర్నెట్ అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సంప్రదాయ టెలికాం నెట్‌వర్క్‌లు చేరుకోలేని ప్రాంతాల్లో ఫైబర్ ఏర్పాటు ఖరీదైనదిగా, సాంకేతికంగా క్లిష్టంగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రాముఖ్యత సంతరించుకుంది. మేఘాలయలో ఇప్పటివరకు ఇంటర్నెట్ కనెక్టివిటీ స్థిరంగా లేకపోవడం విద్య, ఆరోగ్య రంగాలపై ప్రతికూల ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో స్టార్‌లింక్ సేవలతో గ్రామీణ పాఠశాలలకు స్థిరమైన ఆన్‌లైన్ విద్యా సదుపాయం అందే అవకాశం ఉంది.అలాగే కొండప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలు టెలిమెడిసిన్, డిజిటల్ రికార్డుల వినియోగాన్ని మెరుగుపరుచుకోగలవు. విపత్తు పరిస్థితుల్లో కూడా కమ్యూనికేషన్ నిలిచిపోకుండా ఉండటం వల్ల రక్షణ చర్యలు వేగవంతం కావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ అభివృద్ధికి తోడ్పడే మరో అంశం, స్టార్‌లింక్‌కు ×చీ-ూూజవ నుంచి భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహించేందుకు లైసెన్స్ లభించడం. దీంతో రాబోయే ఐదేళ్ల పాటు సంస్థ తన ఉపగ్రహ సేవలను చట్టబద్ధంగా అందించగలదు. ముంబైలో ఇప్పటికే సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా సేవల సామర్థ్యాన్ని కూడా నిరూపించింది. భారత మార్కెట్‌పై దృష్టి పెట్టిన స్టార్‌లింక్, బెంగళూరులో కార్యాలయం ఏర్పాటు చేసి నియామక ప్రక్రియను యి. వంటి అంశాలపై ఈ సంస్థల నిర్ణయాలు కీలకం కానున్నాయి. ధరల విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. గతంలో లీకైన వివరాలు తాత్కాలికమని కంపెనీ పేర్కొన్నప్పటికీ, తుది ధరలు నియంత్రణ సంస్థల అనుమతుల తర్వాతే వెల్లడవుతాయి. మొత్తంగా స్టార్‌లింక్ ప్రవేశం భారతదేశంలో కనెక్టివిటీ రంగంలో ఒక విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.




## ఆ సినిమా మిస్ చేసుకున్నందుకు చాలా బాధపడ్డా..!

నటుడు రాజశేఖర్ ఒకానొక సమయంలో హీరోగా రాణించారు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు రాజశేఖర్. ఇక ఇప్పుడు రూట్ మార్చి సహాయక పాత్రలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఆ మధ్య నితిన్ సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఆ సినిమా పెద్దగా ఆడలేదు.. ఇక రీసెంట్ గా శర్వానంద్ నటించిన బైకర్ సినిమాలో హారో తండ్రి పాత్రలో మెప్పించారు ఈ సినిమా మంచివిజయాన్ని అందుకున్నారు. అయితే రాజశేఖర్ తన కెరీర్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలను మిస్ అయ్యాను అని తెలిపారు. నటుడు రాజశేఖర్ తన కెరీర్, వ్యక్తిగత జీవితంలోని కొన్ని ముఖ్యమైన అంశాలపై ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. తన బహిరంగ స్వభావం, రెమ్యూనరేషన్ విధానం, నత్తి సమస్య, అలాగే తన చిత్రాలకు సాయికుమార్ డబ్బింగ్ చెప్పిన వైనం వంటి విషయాలను పంచుకున్నారు. రాజశేఖర్ తనను తాను ఒక చిన్న పిల్లాడిలాగే భావిస్తానని, ఓపెన్ గా మాట్లాడటం వల్ల అప్పుడప్పుడు సమస్యలు ఎదురవుతాయని అన్నారు.గతంలో ఆయన ఓ ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్‌లో పలు విజయవంతమైన చిత్రాలను వదులుకున్నట్లు తెలిపారు. ఓ యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని పంచుకున్నారు.చిరంజీవి నటించిన ఠాగూర్, వెంకటేష్ నటించిన చంటి, అలాగే జెంటిల్మాన్ వంటి భారీ విజయాలు సాధించిన సినిమాలను తాను మిస్ చేసుకున్నానని ఆయన పేర్కొన్నారు. తాను వదులుకున్న సినిమాలలో ఏవి హిట్ అయ్యాయన్న ప్రశ్నకు సమాధానంగా, చాలా సినిమాలు ఉన్నాయని రాజశేఖర్ తెలిపారు. కొన్ని కారణాల వల్ల తాను ఆ సినిమాలను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ముఖ్యంగా చంటి సినిమా గురించి వివరిస్తూ, మొదట తాను ఆ సినిమాను చూడాలనుకున్నానని, మరుసటి రోజు ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ రావాలని అనుకున్నానని తెలిపారు.అయితే, దర్శకుడు వాసు తనకు అంతగా సూట్ అవ్వకపోవచ్చని ఎవరో చెప్పడంతో పాటు, ఉదయాన్నే షూటింగ్ ఉండటంతో తాను ఆ సినిమా చూడకుండానే వచ్చేశానని వివరించారు. తర్వాత వెంకటేష్ నటించిన చంటి సినిమా చూసినప్పుడు చాలా పశ్చాత్తాపపడ్డానని రాజశేఖర్ అన్నారు. ఆ సినిమాను తాను చూసి ఉంటే, వదులుకునేవాడిని కాదని, దాన్ని కొనుగోలు చేయడానికి పోటీ పడేవాడినని ఆయన తెలిపారు. ఇక ఇప్పుడు సోలో హీరోగా సినిమాలు చేస్తూనే సహాయక పాత్రలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను అని ఇటీవలే తెలిపారు రాజశేఖర్.

## వామ్మో.. ఆ సినిమాకు సీక్వెలా.



సౌత్ ఇండస్ట్రీలో పలు చిత్రాలు ప్రేక్షకుల మదిలో ఎప్పటికీ నిలిచిపోతాయి. కొన్ని చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మొదట్లో డిజాస్టర్ సాధించినప్పటికీ.. ఆ తర్వాత నెమ్మదిగా కల్ట్ క్లాసిక్ హిట్ మూవీస్ గా నిలిచాయి. అలాగే ఆ చిత్రాలకు ఇప్పుడు సీక్వెల్స్ తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా ఓ హీరోయిన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.
సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది. సెల్వరాఘవన్ దర్శకత్వంలో కార్తి, రీమాసేన్, ఆండ్రియా ప్రధాన పాత్రల్లో వచ్చిన 'యుగానికి ఒక్కడు' (తమిళంలో ఆయిరత్తిల్ ఒరువన్) చిత్రం అప్పట్లో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అడ్వెంచర్ ఫాంటసీ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా.. ఆ తర్వాత ఒక కల్ట్ క్లాసిక్ హోదాను సంపాదించుకుంది.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు సెల్వరాఘవన్, ధనుష్ హీరోగా 'యుగానికి ఒక్కడు-2'ను ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే, ఈ సీక్వెల్ గురించి తాజాగా హీరోయిన్ ఆండ్రియా జెర్మియా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి.మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం చేశారు. మొదటి భాగంలో కీలకమైన 'లావణ్య' పాత్రలో నటించిన ఆండ్రియా, రెండో భాగంలో కూడా కనిపిస్తుందని అందరూ భావించారు. కానీ ఆమె స్పందన మాత్రం భిన్నంగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దీనిపై స్పందిస్తూ.. ఆ సీక్వెల్‌లో తాను ఉండే అవకాశం లేదని ఆమె స్పష్టం ఎడారుల్లో షూటింగ్ చేయడం చాలా శారీరక శ్రమతో కూడుకున్న పని. ఆ సినిమా కోసం నేను చాలా కష్టపడ్డాను. అయితే ఇప్పుడు మళ్ళీ అదే రిస్క్ తీసుకోవడానికి నేను సిద్ధంగా లేను. పైగా మొదటి భాగం వచ్చి చాలా కాలం అయ్యింది, ఇప్పుడు నా వయస్సు కూడా పెరిగింది. అందుకే సీక్వెల్‌లో నేను ఉండకపోవడమే మంచిదని భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అంతేకాకుండా, ఈ సీక్వెల్ ధనుష్‌తో భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని, అది ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం పాత్ర నిడివి కోసమో లేదా గతంలో చేసిన గుర్తింపు కోసమో మళ్ళీ అవే కష్టాలు పడటం తనకు ఇష్టం లేదని ఆమె కుండబద్దలు కొట్టారు. ఆండ్రియా చేసిన ఈ వ్యాఖ్యలు విన్న అభిమానులు కొంత నిరాశకు గురవుతున్నారు. ఒకవేళ ఆండ్రియా లేకపోతే, మొదటి భాగంలోని ఆ ఇంటెన్సిటీ మళ్ళీ కనిపిస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



## జీవితంలో ఆయనను మర్చిపోలేను


నటుడు రవి తేజ ఒక రేపిడ్ ఫైర్ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాను చేయాలని కోరుకున్న పాటల గురించి ప్రస్తావిస్తూ, అభిలాషలోని "యురేకా సకమిక", డాన్ చిత్రంలోని "కై కై పనస" పాటలను పేర్కొన్నారు. తన డిక్షనరీలో బోరింగ్ అనే పదానికి స్థానం లేదని, తనతో తాను సమయం గడపడానికే ఇష్టపడతానని రవి తేజ తెలిపారు. ఎవ చేయడం సహజమని, అయితే ఒకే తప్పును పదేపదే చేయకూడదని ఆయన సూచించారు.తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్‌ను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు. తన కెరీర్‌లో మర్చిపోలేని ఐదు చిత్రాలుగా "విక్రమార్కుడు", "ఇడియట్", "కిక్", "ఆటోగ్రాఫ్"లను రవి తేజ ప్రస్తావించారు. దర్శకులు తన కెరీర్‌పై చూపిన ప్రభావాన్ని వివరిస్తూ, ఎస్.ఎస్. రాజమౌళి తనను తదుపరి స్థాయికి తీసుకెళ్లారని అన్నారు. శ్రీను వైట్ల ప్రత్యేక హాస్యం, పూరి జగన్నాథ్ అద్భుతమైన క్యారెక్టరైజేషన్ ("ఇడియట్" వంటివి), వంశీ బాలాదిత్య (మేమిద్దరం ఇష్టపడ్డాం) సినిమా సంగీతపరంగా తనకెంతో నచ్చాయని పేర్కొన్నారు. "విక్రమార్కుడు" షూటింగ్‌లో మహిళలను కొట్టే సన్నివేశంలో ఎస్.ఎస్. రాజమౌళి కట్ చెప్పడం మర్చిపోయి, మొత్తం యూనిట్‌తో కలిసి తన నటనను చూసి పకపకా నవ్వడం తనకు లభించిన అత్యుత్తమ అవార్డు అని అన్నారు.తన కెరీర్‌లో అత్యధిక టేక్‌లు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని, జగపతి బాబుతో కలిసి ఒక సన్నివేశానికి 36 టేక్‌లు, ధమాకా సినిమాలో ఒక సాధారణ కార్ దిగే షాట్‌కు 20 టేక్‌లు తీసుకోవడం వల్ల తనకు యాక్టింగ్ రాదేమో అన్న సందేహం కలిగిందని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమా నిర్మాణం చేపడతానని, అయితే తెరపై కాకుండా దర్శకుడిగా ఉండటానికి మొగ్గు చూపుతానని ఆయన తెలిపారు. అలాగే తన జీవితంలో డైరెక్టర్ రాజమౌళితో ఉన్న అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. తన కెరీర్‌లో



## జానీ సినిమా హిట్టై ఉంటే నేను చేసే పని అదే..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ క్రేజ్ గురించి తెలిసిందే. ముఖ్యంగా ఆయన సినిమాలకు ఉండే ఫాలోయింగ్ చెప్పక్కర్లేదు. బద్రి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న పవన్.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. తొలి ప్రేమ, తమ్ముడు, ఖుషి వంటి చిత్రాలతో నటుడిగా తనదైన ముద్ర వేశారు. చిరంజీవి సోదరుడిగా వెండితెరకు పరిచయమైన పవన్.. తన నటనతో.. మేనరిజంతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఎన్నో సవాళ్లు, విమర్శలను ఎదుర్కొని తన నటనతో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే పవన్ దర్శకత్వం వహించిన సినిమా జానీ. అప్పట్లో ఈ సినిమా ఓ సంచలనం అనే చెప్పాలి. అప్పటివరకు తాను నటించిన సినిమాల్లో కేవలం యాక్షన్ సీక్వెన్స్ మార్షల్ ఆర్ట్స్ మాత్రమే చేసిని పవన్.. జానీ సినిమా కోసం లాస్ ఏంజిల్స్, జపాన్ వెళ్లి మరిన్ని మెళకువలు నేర్చుకున్నారు.అప్పటికే యూత్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న పవన్ మేకోవర్ చూసి ఫ్యాన్స్ షాకయ్యారు. ముఖ్యంగా జానీ సినిమా సమయంలో పవన్ స్టైల్, కర్చీఫ్, బనియన్స్ తెగ ట్రెండ్ అయ్యాయి. అలాగే ఈ సినిమా విడుదలకు ముందే విడుదలైన పాటలు మూవీపై అంచనాలు క్రియేట్ చేశాయి. 250కి పైగా ప్రింట్స్ తో 2003 ఏప్రిల్ 25న విడుదలైంది ఈ మూవీ. ఎన్నో అంచనాలతో థియేటర్లలోకి అడుగుపెట్టిన అభిమానులు ఒక్కసారిగా షాకయ్యారు. ఎందుకంటే ఖుషి, బద్రి సినిమాల్లో చూసిన పవన్ లుక్స్ ఆ సినిమాలో కనిపించలేదు. పూర్తిగా బక్క చిక్కిన పవన్ ను ఫ్యాన్స్ తట్టుకోలేకపోయారు.గతంలో ఓ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ.. "నేను నటించి దర్శకత్వం వహించిన సినిమా ప్లాప్ అయ్యింది. సత్యం ఒప్పుకుని తీరాలి. తప్పించుకుని తిరగడానికి వీల్లేదు. క్రియేటివ్ ఫీల్డ్ లో ఫెయిల్యూర్ సహజం. దానికి భయపడకూడదు. ఆ సమయంలో నాకు అన్నయ్య చెప్పిన మాట గుర్తుంది. ఇంకా కష్టపడి ఉంటే బాగుండేది అన్నారు. కష్టపడ్డాను. కానీ అది సరైన దారిలో విధి విధానాలతో కష్టపడలేదేమో అని ఇప్పుడు అనిపిస్తుంది. జానీ సినిమా అవివేకంతో చేయలేదు. నాకు తెలిసి ఆరోజుకు దొరికిన మార్గాన్ని

## కమెడియన్ మహేష్ భార్యను చూశారు..



మహేష్ అచంట అంటే ఎవరికీ తెలియకపోవచ్చు కానీ.. రంగస్థలం మహేష్ అంటే చాలామంది గుర్తుపడతారు. తూర్పు గోదావరి జిల్లా రాజోలుకు చెందిన మహేష్.. సినిమాల్లో కమెడియన్‌గా, కీలక పాత్రల్లో నటిస్తూ.. మంచి యాక్టర్‌గా ముందుకు సాగుతున్నాడు. అయితే నటుడిగా ఎదిగే క్రమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాడు మహేష్. సినిమా ఆఫీసులు ఎంత దూరంలో ఉన్న నడుస్తూ వెళ్లేవాడు. తండ్రి చనిపోయినప్పుడు అతని వద్ద 10 రూపాయలు కూడా లేవు. జబర్దస్త్ షోలో వేషాల కోసం పడిగాపులు కాసేవాడు. షకలక శంకర్.. తొలుత అతడిని జబర్దస్త్ స్టేజ్ ఎక్కించాడు. అలా జబర్దస్త్‌లో కనపడుతూ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు వేశాడు.2017లో దర్శకుడు సుకుమార్ రంగస్థలంలో అవకాశం ఇచ్చిన తర్వాత.. అతడి ఫేట్ మారిపోయింది. ఆ చిత్రంలో చిట్టిబాబు స్నేహితుడిగా నటించి.. విపరీతమైన గుర్తింపు పొందాడు. మహేష్ స్కిల్ అందరికీ తెలియడంతో వెనువెంటనే అవకాశాలు వచ్చాయి. శతమానం భవతి, మహానటి చిత్రాలతో నటుడిగా స్థిరపడిపోయాడు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com